ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డి బిజీ బిజీ

విశాలాంధ్ర-వేంపల్లి: వేంపల్లిలో బుధవారం ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి బిజిబిజీగా గడిపారు. వేంపల్లి, చక్రాయపేట మండలాల్లో ఏమ్మెల్సీ భూమిరెడ్డి రామ గోపాల్ రెడ్డి బుధవారం పర్యటించారు, మొదటగా వేంపల్లి లోని అమ్మవారిశాల నందు అయ్యప్ప స్వాములు ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఇటీవల అనారోగ్యం బారినపడిన వేంపల్లి మాజీ సర్పంచ్ రామలింగయ్యను వారి నివాసం నందు పరమార్శించారు. అలాగే ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదానికి గురైన చక్రాయపేట మండలానికి చెందిన తెలుగు దేశం పార్టీ మండల నాయకుడు శ్రీ పట్టెం అశోక్ కుమార్ ను ఆయన స్వగృహంలో పరామర్శించడం జరిగింది.

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

గురువారం, 4 నవంబర్ 2025 | 8 పేజీలు

ఓకే ఒరలో రెండు కత్తులు

ఇమిడేనా..!

- రామ సుబ్బారెడ్డికి దూరంగానే డాక్టర్ సుధీర్..
- ఎమ్మెల్సీని కలుస్తున్న వైకాపా శ్రేణులు..
- పిఆర్‌ను మాజీ ఎమ్మెల్యే బలపరిచే సూచనలు కనిపించడం లేదన్న వాదన..
- మండలాల వారీగా సమావేశాలెప్పుడో..

జమ్మలమడుగు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని వైకాపా నేతల మధ్య నెలకొన్న విభేదాలను రూపుమాపి పార్టీని బలోపేతం చేసే దిశగా ఆ పార్టీ అధిష్టానం చర్యలకు ఉపక్రమించడం లేదన్న అభిప్రాయం ఆ పార్టీ శ్రేణుల నుండే వినిపిస్తుండటం వైసిపి పరిస్థితి అద్దం పడుతోంది. ఇటీవల మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్ రెడ్డి వ్యవహార శైలి నచ్చకపోవడంతో ఆ పార్టీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి నియోజకవర్గ పార్టీ పర్యవేక్షక బాధ్యతలను మాజీ మంత్రి, ఎమ్మెల్సీ రామ సుబ్బారెడ్డి కి అప్పగించిన విషయం అందరికీ తెలిసిందే. నిజానికి ఈ అనూహ్య పరిణామంతో డాక్టర్ సుధీర్ రెడ్డి ఇక వైకాపాలో ఉండరని, బయటకు వచ్చేస్తారని చాలామంది భావించారు. కానీ అందుకు భిన్నంగా ఆయన తాను వైకాపా అభ్యర్థుల విజయానికి మరింత గట్టిగా కృషి చేస్తానంటూ ప్రకటించడం గమనార్హం. అయితే నియోజకవర్గ ఇన్చార్జి రామసుబ్బారెడ్డి పేరు ప్రస్తావించకపోవడం, జమ్మలమడుగులో జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశానికి వెళ్లకపోవడంతో డాక్టర్ సుధీర్ వ్యవహార శైలిపై ఆ పార్టీ శ్రేణుల్లోనే అంతర్గత చర్చ ఊపందుకుంది. ..మిగతా 2లో

- విశాలాంధ్ర-ఎర్రగుంట్ల

నూతన ఒరవడికి శ్రీకారం

- పెండింగ్ భూ సమస్యల ఫిర్యాదులపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి

విశాలాంధ్ర-చింతకొమ్మదిన్నె: జిల్లాలో దీర్ఘకాలికంగా రెవెన్యూ డివిజన్ల పరిధిలో పెండింగ్ లో ఉన్న ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి వై ఎస్ ఆర్ కడప జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపడుతున్నారు. ఇందు లో భాగంగా బుధవారం కలెక్టరేట్‌లోని సభాభవన్‌లో.. ప్రత్యేక ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)ను నిర్వహించా రు.. ఈ ప్రత్యేక ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) లో జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరితో కలసి ప్రజా పిర్యాదులను పునః పరిశీలన చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పిజిఆర్ ఎస్ వ్యవస్థ నిర్వహణపై ప్రత్యేక పర్యవేక్షణ చేస్తోంది. ప్రభుత్వం అందించే సేవలో రెవెన్యూ సేవలు ప్రధానమైనవి.. ఇందులో భాగంగా దీర్ఘకాలికంగా పరిష్కారం కాని భూ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించారు జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి... ఇందుకు ఆర్‌డిఓలు వారి పరిధి లో గల మండలాల వారీగా అధికారులు, రికార్డులతో సహా హాజరు అయ్యారు. ప్రజా ఫిర్యాదులలో రెవెన్యూ, భూ సమస్యలు, కోర్టు వ్యవహారాలు, కుటుంబ

భాగ పరిష్కారాలు తదితర అంశాలకు సంబంధించిన అందిన అర్జీలపై ఫిర్యాదు దారులతో నేరుగా మాట్లాడి పలు సూచనలు, సలహాలు అందించారు. జిల్లా కలెక్టర్ ప్రతి అర్జీదారులతో వ్యక్తిగతంగా మాట్లాడుతూ రెవెన్యూ కు సంబంధించి గ్రామస్థాయి రికార్డులుతో సరి చూసుకొని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడుతున్నారు. జిల్లాలో ప్రజా పిర్యాదుల పరిష్కారం నకు ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసి పరిష్కారానికి జిల్లా కలెక్టర్ చేస్తున్న కృషికి అర్జీదారులు సంతోషం వ్యక్తం చేశారు.. ఈ ప్రత్యేక ఫిర్యాదుల కార్యక్రమం లో డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, కడప,జమ్మలమడుగు, బద్వేలు, పులివెందుల ఆర్డీఓ లు జాన్ ఇర్విన్, సాయిశ్రీ, చంద్రమోహన్, చిన్నయ్య, జెడ్పి సీఈవో ఓబులమ్మ, సర్వే ల్యాండ్స్ ఏడీ మురళీ కృష్ణ,అన్ని మండలాల తహశీల్దార్లు, ఆర్ఐ లు, సంబందిత అధికారులు పాల్గొన్నారు.

టిడిపి దౌర్జన్యాలను తిప్పికొడతాం

- స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా ఏమిటో చూపిస్తాం
- కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి

విశాలాంధ్ర-పులివెందుల: టీడిపి దౌర్జన్యాలను తిప్పికొడతామని, అలాగే స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసిపి సత్తా ఏమిటో చూపిస్తామని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి వ్యాఖ్యానించారు. స్థానిక ఎస్‌సిఎన్‌ఆర్ కల్యాణ మండపంలో బుధవారం నిర్వహించిన వైసిపి కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత జెడ్పీటీసీ ఎన్నికల్లో పోలీసులును అడ్డుపెటుకుని విజయం సాధించారన్నారు. అలాగే జెడ్పీటీసీ ఎన్నికల్లో తమ నాయకుడు రమేష్‌యాదవ్‌పై దాడులు చేశారన్నారు. అధికారం ఉందన్న మదంతో ..మిగతా 2లో

క్లుప్తంగా

కళాశాలల ప్రైవేటీకరణ చేయడం దుర్మార్గం

విశాలాంధ్ర–మైలవరం: రాయలసీమ ప్రాం తానికి గత ప్రభుత్వంలో ఐదు మెడికల్ ప్రభుత్వ కళా శాల తెచ్చినప్పటికీ వాటి ని కూటమి ప్రభుత్వం అమలు చేయకుండా ప్రవేట ీకరణ చేయడం దుర్మార్గమని రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర కార్యదర్శి లిం గమయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవా రం లింగమయ్య విలేకరులతో మాట్లాడు తూ రాయలసీమ ప్రాంతం గత 100సంవ త్సరాలుగా హక్కులను కోల్పోయి అన్యాయా లకు గురావుతుంటే మరోపక్క రాయలసీమ లో కరువు, వలసలు, ఆత్మహత్యలు, నిరు ద్యోగం రోజురోజుకు పరిస్థితి దిగజారు తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికై నా కళాశాలల ప్రవేటికీకరణను ఉపసంహ రించుకోవాలని డిమాండ్ చేశారు.

భక్తిశ్రద్ధలతో అయ్యప్ప స్వామి మండల పూజ

విశాలాంధ్ర–వేంపల్లి: వేంపల్లి మండలం కు మ్మరాంపల్లిలో వెలసిన అయ్యప్ప స్వామి దేవాలయంలో బుధవారం అయ్యప్పస్వామి మండల పూజ భక్తిశ్రద్దలతో ఘనంగా నిర్వ హించారు. పులివెందుల నియోజకవర్గ టీ డీపీ ఇంచార్జ్ బిటెక్ రవి కుమారుడు, యువనాయకులు మారెడ్డి రామ్ రెడ్డి పాల్గొ న్నారు. ఈ సందర్భంగా వేంపల్లి మండల కూటమి నాయకులు కార్యకర్తలతో కలిసి మణికంఠునికి భక్తిశ్రద్ధలతో అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఈ సందర్భంగా ప్రార్థించారు.

గ్రామోత్సవంలో పాల్గొన్న తులసి రెడ్డి

విశాలాంధ్ర–వేంపల్లి: వేంపల్లిలో బుధవారం అయ్యప్ప స్వామి గ్రామోత్సవం అంగరంగ వైభవంగా ,భక్తి ప్రపత్తులతో జరిగింది. రాజ్యసభ మాజీ సభ్యులు ,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ అంగట్లో అన్నీ ఉన్నా అల్లుని నోట్లో శని ఉంది అన్నట్లు ఆధునిక మానవుడు అన్నీ ఉండి కూడా అశాంతితో అలమటిస్తున్నాడన్నారు. ఈ నేపథ్యంలో అయ్యప్ప స్వామి భజన ,అయ్యప్ప దీక్ష ,అయ్యప్ప మండల పూజా, గ్రామోత్సవం ,శబరిమల యాత్ర ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు మానవునికి ప్రశాంతిని కలిగిస్తాయన్నారు. వేంపల్లి గ్రామంలో అయ్యప్ప స్వాములు ఎంతో నిష్టతో గ్రామోత్సవం నిర్వహించడం హర్షనీయమన్నారు. వీరి శబరిమల యాత్ర ఫలప్రదం ,జయప్రదం, శుభప్రదం కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు డాక్టర్ సుబ్రమణ్యం, ధృవకుమార్ రెడ్డి ,కొండయ్య ,రామాంజనేయరెడ్డి, సూర్యనారాయణ రెడ్డి ,నందిమండలం రాము ,రామ్మోహన్ రెడ్డి, రామ్మోహన్ ,కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ రెడ్డి ,ఉత్తన్న ,ఐచర్ రమణ , చిన్నకోట్ల నాగరాజు పాల్గొన్నారు.

విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసమే మెగా పేరెంట్స్ మీట్..!

విశాలాంధ్ర–కడప కలెక్టరేట్: విద్యార్థుల బం గారు భవిష్యత్తు కోసం సమున్నత లక్ష్యంతో రా ష్ట్ర ప్రభుత్వం ఈ నెల 5న నిర్వహిస్తున్న మెగా పేరెంట్స్ మీట్ కార్యక్రమాన్ని జిల్లా విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విజయవంతం చేయాలని కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పిలుపునిచ్చారు. ఈనెల 5వ తేదీన జిల్లాలో నిర్వహించనున్న 3వ మెగా పేరెంట్స్ మీట్ కార్యక్రమ నిర్వహణపై జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి... జిల్లా విద్యాశాఖ అధికారి శంశుద్దిన్ తోకలిసి బుధవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రెస్ మీట్ ద్వారా వివ రించారు. కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడు తూ.. రాష్ట్ర వ్యాప్తంగా "మెగా పేరెంట్ టీచర్ మీట్" కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రధాన్యతతో నిర్వహించడం జరుగుతోందన్నా రు. ఇందులో భాగంగా జిల్లాలో ప్రభుత్వ, ప్రై వేటు, ఎయిడెడ్ పాఠశాలల్లోనూ, కళాశాల లోనూ మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్ ఈనెల 5వ తేదీన నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యా ర్థులతో వన్–టు– వన్ సమావేశం నిర్వహిం చడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో విద్యార్థుల యొక్క మానసిక, సామాజిక స్థితి, ప్రవర్తన, అభ్యసన సామర్థ్యం.. గురించి సం బందిత క్లాస్ టీచర్ లేదా హెడ్ మాస్టర్ లతో పేరెంట్స్ చర్చించడం జరుగుతుందన్నారు. పా ఠశాల అభివృద్ధికి పేరెంట్స్ కమిటీ, టీచర్స్ మీ టింగ్ చాలా ఉపయోగపడుతుందన్నారు. పాఠ శాల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలం టే.. పేరెంట్స్ కమిటీలతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు భాగస్వామ్యం కావాలన్నారు. అనంతరం పేరెంట్స్ మీట్ నిర్వహణకు సంబంధించి పలు అంశాలను, సూచనలను తెలియజేసారు.

మండలంలో రైతన్న మీకోసం

విశాలాంధ్ర–నందలూరు: మండలంలోని నూకినేని పల్లె, లేబాక, నందలూరు, ఆడపూరు రైతు భరోసా కేంద్రాలలో రైతన్న మీకోసం వర్క్ షాప్ ప్రోగ్రాం బుధవారం నిర్వహించడం జరిగినది. అడాపూర్లో రైతు సేవ కేంద్రంలో నిర్వహించిన రైతన్న మీకోసం వర్క్ షాప్ ప్రోగ్రాంలో మండల వ్యవసాయ అధికారి మల్లికార్జున మాట్లాడుతూ ప్రభుత్వం తెలిపిన ఐదు సూత్రాలను రైతులకు వివరించారు. రాబోయే మూడు సీజన్లో చేపట్టే కార్యక్రమాల గురించి తెలియజేశారు. యూరియాను విని యోగించే విధానం గురించి రైతులకు వివరిం చారు. సూచనలు పాటించడం వల్ల రైతులు ఒక ఆర్థిక అభివృద్ధి సాధ్యమవుతుందని తెలి యజేశారు. ఈ కార్యక్రమం ద్వారా రాబోయే మూడు సీజన్లలో చేపట్టే కార్యక్రమాల గురించి ఒక నిర్దిష్ట ప్రణాళికను తయారు చేయడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి తెలిపారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షు లు జంగం శెట్టి సుబ్బయ్య మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల కోసం చేస్తున్న కార్యక్రమాల గురించి వివరించడం జరిగింది. ఏపిఎం శ్రీనివాసులు మాట్లాడుతూ డిఆర్డిఎ ద్వారా రైతులకు అందజేస్తున్న కార్యక్రమాలను గురిం చి వివరించారు. కిచెన్ గార్డెన్ ప్రోత్సహి స్తున్నట్లు తెలిపారు. మండల వెటర్నరీ డాక్టర్ మాధవీలత మాట్లాడుతూ తమ శాఖ ద్వారా అందిస్తున్న కార్యక్రమాల గురించి వివరించ డం జరిగింది. అదేవిధంగా డిఆర్డిఎ ద్వారా కలిసి నిర్వహిస్తున్న కార్యక్రమాల గురించి వివరించడం జరిగింది. మండల తెలుగుదేశం పార్టీ జనరల్ సెక్రటరీ గొబ్బిళ్ళ సుబ్బరాయుడు, మార్కెట్ కమిటీ మాజీ వైస్ ప్రెసిడెంట్ తాటి సుబ్బరాయుడు , మండల ఐటీడీపీ ప్రెసిడెంట్ శ్రీనివాసులు, వ్యవసాయ శాఖ అసిస్టెంట్ విజయ ,వెటర్నరీ అసిస్టెంట్ రెడ్డి ప్రసాద్, రైతులు పాల్గొనడం జరిగింది.

ఒక ఒరలో రెండు కత్తులు ఇమిడేనా..!

మొదటి పేజీ తరువాయి

రామసుబ్బారెడ్డి నాయకత్వాన్ని బలపరిచే సూ చనలు, అవకాశం కనిపించడం లేదని రాజ కీయ పరిశీలములు వ్యాఖ్యానిస్తున్నారు. ఇ లాంటి నేపథ్యంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార కూటమిని ఎదుర్కొని నిలవడం సా ధ్యమేనా అన్న ప్రశ్న ఉదయించక మానదు. పార్టీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి, ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి డాక్టర్ సుధీర్‌తో ఏం చర్చించారో, ఎలాంటి దశ, దిశా నిర్దేశం చేశారో ఆ పార్టీ శ్రేణుల కెబోధపడడం లేదు.. రామసుబ్బారెడ్డికి బాసటగా.. నియో జకవర్గం వైకాపాలో పైన ఉదాహరించిన ప రిస్థితులు ఓవైపు ఉండగా మరోవైపు నియోజ కవర్గ ఇన్చార్జిగా బాధ్యతలు స్వీకరించిన ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డికి మద్దతు పెరుగు తోంది. రామ సుబ్బారెడ్డికి అన్ని మండలాల నుండి ఆ పార్టీ శ్రేణులు వెళ్లి శుభాకాంక్షలు చెప్పి అభినందించడం నిత్యకృత్యంగా మారింది. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్ సొంత మండలమైన ఎర్రగుంట్ల ప్రాంతానికి చెందిన వారు కూడా పలువురు ఇప్పటికే రామసుబ్బారెడ్డిని కలుసుకోగా, మరికొందరు కూడా పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు నియోజకవర్గ ఇన్చార్జితో కలిసి పని చేస్తామని బహిరంగంగా వ్యాఖ్యానిస్తుండడం గమనార్హం. త్వరలోనే ఎంపీ అవినాష్ సారథ్యంలో మండలాల వారీగా పార్టీ సమావేశాలు ఏర్పాటు అవుతాయని, అప్పుడు దిశా నిర్దేశం జరుగుతుందని ఆ పార్టీ శ్రేణులు అంటున్నారు.

టిడిపి దౌర్జన్యాలను తిప్పికొడతాం

మొదటి పేజీ తరువాయి

టిడిపి నాయకుల అరాచకాలకు అద్దూ అదు పు లేకుండా పోయిందన్నారు. టిడిపి దౌర్జ న్యాలకు కాలం చెల్లిందన్నారు. రాబోవు స్థాని క సంస్థల ఎన్నికలు ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు నిర్వహించేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు. ప్రతి కార్యకర్త సైనికుడి లా పనిచేస్తే తప్పక విజయం సాధిస్తామ న్నారు. టిడిపి నాయకులు ప్రజలను ఓట్లు అడిగే పరిస్థితి లేదని, దౌర్జన్యంపైనే ఆధార పడ్డారని ఎద్దేవా చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా రైతులు అనేక కష్టాలలో ఉన్నారని, కూటమి ప్రభుత్వం ఏ మాత్రం శ్రద్ధ చూపలేదన్నారు. గత .జెడ్పీటీసీ ఎన్నికల్లో టిడిపి ప్రజా స్వామ్యాన్ని అపహాం చేసిందన్నారు. మహానే త వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, ప్రజాదరణ కలిగిన జగన్ సహాయ సహకారాంతో తిరిగి వైసిపి పునర్దర్శనమిస్తుందని ఆయన ఆశాభాం వ్యక్తంచేశారు. వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్వి సతీష్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు పూర్తిస్థాయిలో హామీలు నెరవేర్చామని డబ్బాకొట్టుకుంటు న్నారన్నారు. రైతులను ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైం దన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు అంటూ ప్రజలు మంత్రి లోకేష్ మభ్యపెడుతున్నారని ధ్వజమెత్తారు. టిడిపి నాయకులు దాడులను తిప్పికొట్టేందుకు సిద్ధంగా ఉన్నామని హితవు పలికారు.

పూలబక్స్‌ను పరామర్శించిన తులసి రెడ్డి

విశాలాంధ్ర–వేంపల్లి: వేంపల్లికు చెందిన పూల బక్స్ ఇటీవల కడపలో తన రెండు మోకాలి కీళ్లకు శస్త్ర చికిత్స చేయించుకున్నారు. రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న,

చిన్నకోట్ల నాగరాజు, ఐచర్ రమణ బుధవారం పూలబక్స్‌ను పరామర్శించారు.

కమిటీ సభ్యులే వైకాపాకు అండ దండ..

- అవగాహన సదస్సులో ఎంపీ అవినాష్ రెడ్డి

విశాలాంధ్ర–పులివెందుల: కమిటీ సభ్యులే వైకాపాకు ఒక పెద్ద అండ దండా అని ఒక పెద్ద సైన్యం అని, వైయస్సార్ జెండా ప్రతి ఒక్కరికి అండదండగా ఉంటుందని, ఘర్షణ లు చేసే వారికి కూటమి ప్రభుత్వం గన్మెన్లను ఇస్తుందని ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి అన్నా రు. బుధవారం పులివెందుల పట్టణంలోని కదిరి రోడ్డు సమీపంలో ఎస్ సి ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్లో గ్రామ, వార్డు కమిటీల నియా మక అవగాహన సదస్సు కార్యక్రమాన్నినిర్వ హించారు. ఈ కార్యక్రమంలో ఎం పీ వైఎస్ అవినాష్ రెడ్డి, వైయస్ మదనమోహన్ రెడ్డి, ఎస్వి సతీష్ కుమార్ రెడ్డి, వజ్ర భాస్కర్ రెడ్డి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలమైందన్నారు. నిరుద్యోగులు నిరుద్యోగ భృతి కోసం ఎదురుచూస్తున్నారు అన్నారు. 18 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక మహిళకు డబ్బులు ఇస్తానని చెప్పి ఇంతవ రకు ఇవ్వడం లేదని ఆయన అన్నారు. ఏడు మండలాలలో గ్రామ స్థాయి కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే కార్యకర్తలను మా త్రమే కమిటీల్లోకి తీసుకోవాలని తెలిపారు. ఇప్పటిదాకా పార్టీ ప్రజల్లో ఉందంటే అందు కు దివంగత నేత వైఎస్ రాజశేఖ రరెడ్డి ఆశీస్సులు, ప్రజల్లో వైఎస్ జగన్మోహన్రెడ్డికి ఉన్న తిరుగులేని అభిమానం, కార్యకర్తల రెక్కల కష్టమే కారణాలని తెలిపారు. కమి టీల ఏర్పాటు ఈనెల 19 కల్లా పూర్తి చేయా లని తెలిపారు. ముఖ్యమైన నాయకులు షె డ్యూలు చేసుకుని గ్రామాల్లో తిరిగి రచ్చబండ పెట్టి నిర్మాణాన్ని పూర్తి చేయాలన్నారు. జం గబోయే ఎన్నికల్లో ప్రతి కార్యకర్త ఒక సైని కుల పనిచేయాలన్నారు. కూటమి నాయకు లు దద్దమ్మల్ల పోలీసులను అడ్డం పెట్టుకొని గెలవడం అది ఒక గెలుపేనా అన్నారు. జరగబోయే ఎన్నికల్లో మనం ఏమిటో మన పార్టీ అంటే ఏమిటో ఈ కూటమి నాయకుల కు చూపించాల్సిన అవసరం ఆసన్నమైంది అన్నారు. మళ్లీ జగన్మోహన్ రెడ్డి ముఖ్య మంత్రి అయితే కార్యకర్తలు ముందు పెట్టి ప్రభుత్వాన్ని నడిపిస్తారన్నారు. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తుపెట్టుకుని అని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈనెల 21వ తేదీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు నాటికి కమిటీ లు అన్ని పూర్తి కావాలన్నారు. కూటమి నా యకులు ఎన్ని కుట్రలు పండిన వచ్చే ఎన్ని కల్లో మన సత్తా ఏమిటో చూపాల్సిన అవస రం ఆసన్నమైందన్నారు. జడ్పిటిసి ఎన్నికల్లో గుండాలను, పోలీసులను, ప్రభుత్వాన్ని అడ్డం పెట్టుకొని గెలవడం జరిగిందన్నారు. జరగ బోయే ఎన్నికల్లో ఇలాంటివన్నీటిని తిప్పి కొ ట్టాలని ఆయన అన్నారు. జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజ్ కట్టించి వాటి లో ఐదు పూర్తి చేయడం జరిగిందన్నారు. పులివెందులలో మెడికల్ కాలేజ్ లోని పరికరాలు తరలిస్త ఇతర ప్రాంతాలకు తరలించడం జరిగిందన్నారు.

కూటమి పాలన కాదు కుట్రల పాలన: సతీష్ రెడ్డి

రాష్ట్రంలో కూటమిపాలనలో కుట్రలు జరుగుతున్నాయని, వైకాపా కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని, రాష్ట్రంలో దద్దమ్మ పాలన సాగుతోందని, రాష్ట్రంలో అనేక పథకాలను ప్రవేశపెట్టిన ఘనత వైఎస్ జగన్మోహన్ రెడ్డి దే అని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ వి సతీష్ కుమార్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అనేక పథకాలకు మంగళం పడిందన్నారు.విద్యా ర్థులకు ఫీజు రీయింబర్స్మెంట్, పేద ప్రజలకు ఆరోగ్యశ్రీని ఎత్తివేయడం జరిగిందన్నారు. 18 నెలల పాలనలో ఒక్క రూపాయి కూడా ఫీజు రీయింబర్స్మెంట్ ఈ కూటమి ప్రభుత్వం ఇవ్వలేదన్నారు. వైఎస్ జగన్మోహన్రెడ్డి అనేక పథకాలను అమలు చేశారని ఆయన అన్నారు. రైతు భరోసా, చంద్రబాబు అన్నదాత సుఖీభవ కింద ఇప్పటికి రూ.40వేలు ఇవ్వాల్సి ఉండగా రూ.5వేలు, రూ.10వేలుతో సరే పెట్టి రైతులను మోసం చేశారన్నారు. కూటమి ప్రభుత్వం వైఫల్యాలపై ఆధారపడి నిర్లక్ష్యం గా ఉండవద్దని కార్యకర్తలకు తెలిపారు.

ఇతర దేశాలలో ఉన్న వారిని కమిటీల వేయండి: భాస్కర్ రెడ్డి

ఇతర దేశాలలో ఉన్న వారిని కూడా కమిటీ సభ్యులుగా వేయాలని, కమిటీ సభ్యులే సైన్యంగా మారాల్సిన పరిస్థితి ఆసన్నమైందని

రాష్ట్ర పరిశీలప్పుడు వజ్ర భాస్కర్ రెడ్డి అన్నారు. జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయితే కార్యకర్తలకు పెద్దపీట వేయడం జరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్ని అరాచకాలు చేసిన వైకాపా కార్యకర్తలు సైనికుల్లా ముందుకు వెళ్లి మన సత్తా చాటాలన్నారు. ప్రతి ఒక్కరికి జగన్ ఫోటో ఉండే గుర్తింపు కార్డు ఇవ్వడం జరుగు తుందన్నారు. అంతకుముందుగా దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి వారు పూలమాల వేసి వైయస్సార్ అమర్ రహే అంటూ నినాదాలు చేస్తూ నివాళులర్పించారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల జడ్పిటిసిలు, ఎంపీపీలు, కన్వీనర్లు, మున్సిపాలిటీ కౌన్సిలర్లు, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కన్నుల పండుగలా టౌన్ బ్యాంకు శతజయంతి ఉత్సవాలు

- హాజరైన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ - ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించాలని వక్తల పిలుపు

విశాలాంధ్ర-మదనపల్లి: మదనపల్లె కో ఆపరేటివ్ శతజయంతి వేడుకలు బుధవారం మదనపల్లి పట్టణంలోని ఎన్టీఆర్ కళ్యాణ మండపంలో కనుల పండుగలా జరిగాయి. ముఖ్యఅతిథులుగా మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ భాష, పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి, పీలేరు ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ రాజు, పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్, ఎమ్మెల్సీ శ్రీధర్ ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు తదితరులు హాజరయ్యారు. ముఖ్యఅతిథులను టౌన్ బ్యాంక్ చైర్మన్ నాదెళ్ల విద్యాసాగర్, వైస్ చైర్మన్ మహర్షి, డైరెక్టర్లు జోలపాళం దేవేంద్ర అలియాస్ చిన్ని సోము, భాస్కర్ తదితరులు ఘనస్వాగతం పలికారు. సాంస్కృతిక కార్యక్రమాలు, కోలాటాలు, చెక్కభజనలు, కొమ్ము వాయిద్యాలు, ఎంతో విశేషంగా ఆకట్టుకున్నాయి. అనంతరం సభా వేదికపైకి బ్యాంకు చైర్మన్ నాదెళ్ల విద్యాసాగర్ ముఖ్యఅతిథులను ఆహ్వానించి, పుష్పగుచ్ఛం, శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. జ్యోతి ప్రజ్వలనతో సమావేశాన్ని ప్రారంభించారు. అనంతరం ఆహుతులతో శతజయంతి ఉత్సవాల మ్యానిఫెస్టో ను విడుదల చేశారు. ముందుగా టౌన్ బ్యాంక్ చైర్మన్ నాదెళ్ల విద్యాసాగర్ మాట్లాడుతూ 1924లో గంగారపు పెద్దపుల్లారెడ్డి రూ.410 డిపాజిట్ రుసుముతో 30మంది సభ్యులతో కో ఆపరేటివ్ టౌన్ బ్యాంకును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అప్పటినుంచి ప్రజాసేవలో కొనసాగుతూ ప్రజల ఆదరణ చూరగొంటూ అత్యంత విలువైన సేవలు అందిస్తూ అనతి కాలం లోనే రుణాలు మంజూరు చేస్తూ ఎంతో ప్రజాభిమానం చురగొందన్నారు. 100ఏళ్ల కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ చరిత్రలో ప్రస్తుతం రూ.100కోట్ల డిపాజిట్లు, రూ.120కోట్ల టర్నోవర్తో ఖాతాదారులకు మెరుగైన సేవలను అందిస్తోయ దూసుకుపోతుందన్నారు. ప్రస్తుతం మూడు బ్రాంచ్లతో ఈ టౌన్ బ్యాంకు కొనసాగుతుందని తెలియజేశారు. హాజరైన ఎమ్మెల్యేలు షాజహాన్ బాషా, అమర్నాథ్ రెడ్డి, మురళీ మోహన్, పులివర్తి నాని, గురజాల జగన్మోహన్ రాజు తదితరులు మాట్లాడుతూ ఎంతో ఆదరణ చూరగొన్న కోపరేటివ్ టౌన్ బ్యాంకు సేవలు ప్రజలకు మరింత చేరువ చేయాలని పిలుపునిచ్చారు. ఖాతాదారుడు బ్యాంకుకు వచ్చినపుడు వారిని సాదరంగా ఆహ్వానించి, వారికి కావాల్సిన సేవలను అనతి కాలంలోనే అందించడంతో ఇంత మంచి పురోగతి సాధించిందన్నారు. ప్రభుత్వం తరపున టౌన్ బ్యాంకు కావాల్సిన మరిన్ని సౌకర్యాలను కల్పించేందుకు కృషి చేస్తామన్నారు.. ముఖ్యంగా టౌన్ బ్యాంకు సేవలను విస్తరించాలని, మరిన్ని బ్రాంచ్ లు స్థాపించి యువతకు ఉపాధి కల్పించి, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా మదనపల్లె జిల్లా అయిన సందర్భంగా ఒకే వేదికపై ఇంతమంది ఉమ్మడి చిత్తూరు జిల్లా నేతలు కలవడం ఎంతో గర్వంగా ఉందన్నారు. మదనపల్లె జిల్లా అమల్లోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటన ఉంటుందని ఎమ్మెల్యే షాజహాన్ బాష తెలిపారు. మిట్స్ఛాన్సలర్ డాక్టర్ విజయభాస్కర్ చౌదరి, విజయభారతి డాక్టర్ సేతు, మార్పూరి సుధాకర్ నాయుడు, ఆర్జె వెంకటేష్, డైరెక్టర్లు, వైస్ చైర్మన్ భాస్కర్ కుమార్ డైరెక్టర్లు నాదెల వెంకట శివన్న రవికాంత్ రవీంద్రనాథ్ ముక్తియర్ రాటకొండ సోమశేఖర్ ఆకుల కృష్ణమూర్తి జోలపాలెం దేవేంద్ర సర్దార్ ఖాన్ ఆర్ భాస్కర్ డి నిరంజన్ ఖాతాదారులు, బ్యాంకు ఉద్యోగులు, సిబ్బంది, పట్టణ ప్రముఖులు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

న్యూస్ రీల్

విజన్ బిల్డింగ్పై శిక్షణ

విశాలాంధ్ర-ఎర్రగుంట్ల: విజన్ బిల్డింగ్పై నాలుగు రోజుల పాటు జరిగే శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం డిపిఎం లావణ్య ప్రారంభించారు. యాజమాన్య మునియంత్రణ పద్ధతులను గురించి ఆమె వివరించారు. సంఘం యొక్క విధులు, గ్రామ సంఘాలు ఎలా పనిచేయాలి, కళలకు సంబంధించి వ్యక్తిగత కళలు, కుటుంబ కలలు, గ్రామ కళలపై సభ్యులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో 9 మండలాల ఏపిఎంలు, సీసీలు, ఎమ్మెస్ అకౌంటెంట్లు, ఎంఎస్ ఈసీ సభ్యులు పాల్గొన్నారు.

అంగవైకల్యం అడ్డు రాకూడదు

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: దివ్యాంగుల అభివృద్ధికి అంగవైకల్యం అడ్డు రాకూడదని వైసిపి నాయకులు పట్టణ అధ్యక్షులు సిహెచ్ రమేష్ బాబు పేర్కొన్నారు. బుధవారం దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా కోడూరు ఎంపిడిఓ కార్యాలయం పక్కన ఉన్న దివ్యాంగుల స్కూల్లో దివ్యాంగ విద్యార్థులకు స్వీట్లు, బిస్కట్లు, చాక్లెట్లు పంచి పెట్టి మానవత్వాన్ని చాటుకున్నారు. వైసిపి చేసిన మేలుకు జీవితాంతం వైసిపికి రుణపడి ఉంటామని దివ్యాంగులు పేర్కొన్నారు. వైసిపి ఎంపిటిసి తన్నీరు అంజనేయులు, ట్రేడ్ యూనియన్ నాయకులు కొప్పుల శంకరయ్య, బిసి నాయకులు పెనుగొండ సుబ్బరాయుడు, వాసాబాబు, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

రైతుల కష్టాలను గుర్తించండి

- జీఎన్ భాస్కర్రెడ్డి, సురేష్యాదవ్

విశాలాంధ్ర-చెన్నూరు: మండలంలో రైతులు పడే కష్టాలను గుర్తించాలని మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు చీర్ల సురేష్యాదవ్, మండల కన్వీనర్ జీఎన్ భాస్కర్రెడ్డిలు పేర్కొన్నారు. బుధవారం స్థానిక వ్యవసాయాధికారి శ్రీదేవిని కలిసి వారు రైతు కష్టాలను వివరించారు. వారు విలేకరులతో మాట్లాడుతూ అధిక వర్షాల వలన వరి మొలకలు వచ్చాయని అలాగే ధాన్యం తడిసి నల్లగింజలు ఏర్పడ్డాయని అలాంటి రైతులకు న్యాయం చేయాలన్నారు. అలాగే పంటకు బీమా చెల్లించిన పంట నష్టపోయిన రైతులకు ఫలితం అందలేదని అటువంటి రైతులకు బీమాను అందించాలన్నారు. రైతులు తమ డబ్బుతో బీమా కట్టినా పరిహారం అందకపోవడంతోరైతులపై కూటమి ప్రభుత్వానికి ఉన్న ప్రేమ తెలుస్తుందన్నారు. రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని కావున కూటమి ప్రభుత్వం రైతులను ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో జడ్పిటీసీ దిలీప్ కుమార్ రెడ్డి, బయనపల్లె సర్పంచ్ తుంగా చంద్రయాదవ్, నిరంజన్ రెడ్డి, జనార్దన్రెడ్డి, అల్లి శ్రీరామమూర్తి, పివన్ చంద్రారెడ్డి, తుమ్మలూరు రవీంద్రారెడ్డి, కోఆప్షన్ మెంబర్వారిష్, అఫ్రత్ తదితరులు పాల్గొన్నారు.

అప్పుల పాలయ్యాం మాకు న్యాయం చేయండి

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: గ్రామం లక్ష్మిన గర్ డోర్ నెం 10/285 లో నివాసం ఉంటున్న ఆకుల ఆదిలక్ష్మి భర్త కృష్ణమూర్తి (లేట్) కుటుంబం 1991 నుండి అప్పుల పాలై చాలా ఇబ్బందుల్లో ఉన్నాం,మా మరిది ఆకుల భాస్కర్ కుటుంబం నుంచి మాకు రావాల్సిన 17,50,000 రూపాయలు ఇప్పించి మాకు న్యాయం చేయాలని ఆకుల ఆదిలక్ష్మి ఆవేదనతో బుధవారం తహశీల్దార్ కోనేటి అమర్ నాథ్కు తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. కోడూరు గ్రామం సర్వే నెంబర్ 14/1లో 0.82 సెంట్లలో శ్రీలక్ష్మి పారడైజ్ సినిమా థియేటర్ నిర్మించి నష్టపోయి అప్పుల పాలయ్యాం అని తహశీల్దార్ దృష్టికి తీసుకుపోయి వివరించారు. చంద్రశేఖర్, కృష్ణ మూర్తి, భాస్కర్ చేసిన రిజిస్ట్రేషన్ లు అన్ని యు వడ్డీ లావాదేవీలు మాత్రమే గానీ,క్రయ విక్రయ లావాదేవీలు కాదని పేర్కొన్నారు. నా సంతకం గానీ,నా కుమార్తె సంతకం గానీ, మహేష్ సంతకం గానీ లేకుండా దొంగ రిజిస్ట్రేషన్లు చేసి మోసం చేశారని తహ శీల్దార్ దృష్టికి తెచ్చారు. సదరు డాక్యుమెం ట్లను పరిశీలించి మాకు న్యాయం చేయాలని కోరారు. వినతి పత్రంలో పేర్కొన్న వారి అం దరినీ నమ్మి మోసపోయాం అని పేర్కొన్నారు.

చదువుతో పేదరికాన్ని దూరం చేయొచ్చు

- యువ నేత నిత్య పూజయ్య

విశాలాంధ్ర-చెన్నూరు: పిల్లలు బాగా చదువుకుని పేదరికాన్ని దూరం చేసుకోవచ్చుని మండల యూత్ ఉపాధ్యక్షుడు పేరుసాముల నిత్య పూజయ్య పేర్కొన్నారు. బుధవారం కమలాపురం నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పోచంరెడ్డి నరేన్ రామాంజుల రెడ్డి పుట్టినరోజు సందర్భంగా స్థానిక సరస్వతి శిశుమందిర్ పాఠశాలలో ప్రిన్సిపల్ ఈశ్వర్ రెడ్డికి పదివేల రూపాయల నగదును అందజేశారు. నిత్యపూజయ్య మాట్లాడుతూ మా నాయకుడు నరేన్ రామానుజన్ రెడ్డి పుట్టినరోజును పురస్కరించుకొని విద్యార్థులకు చదువు చెబుతున్న పాఠశాలకు నిధుల కొరత ఉందని తెలుసుకొని నరేన్ రామానుజన్ రెడ్డి ఆదేశాల మేరకు చేయూతను అందించడం జరిగిందని ఆయన తెలిపారు. అనంతరం పిల్లలకు మిఠాయిలు పంచిపెట్టారు. పిల్లలు కూడా వారికి చేయూతనందించిన వారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఆ దేవుని ఆశీస్సులు ఎల్లప్పుడూ వారిపై ఉండాలని వారు కోరుకుంటున్నట్లు తెలిపారు. రామాంజనేయులు, కృష్ణ, సాయి పవన్ కుమార్ రెడ్డి, సీతారామయ్య, కొండయ్య, కుమార్ స్థానికులు పాల్గొన్నారు.

సచివాలయ పరిధిలోనే సమస్యలకు పరిష్కారం: కమిషనరు

విశాలాంధ్ర-పులివెందుల: సచివాలయ పరిధిలోనే దివ్యాంగుల సమస్యలను పరిష్కరిస్తామని మున్సిపల్ కమిషనరు రాముడు హామీనిచ్చారు. స్థానిక భవిత పాఠశాలలో బుధవారం నిర్వహించిన ప్రపంచ వికలాంగుల దినోత్సవం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఆయన మాట్లాడుతూ వైకల్యం శరీరానికేకాని మనసుకు కాదన్నారు. దివ్యాంగులకు అవకాశాలు కల్పిస్తే అద్భుతాలు సృష్టిస్తారన్నారు. దివ్యాంగులు స్ఫూర్తితో సమాజం చైతన్యం కావాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులను (గ్లాసులు) ప్రదానం చేశారు. తల్లం సురేంద్రనాథ్ సహకారంతో అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎంఈఓ రామానాయుడు, మానవతా సంస్థ చైర్మన్ డివి కొండారెడ్డి, కార్యదర్శి శేషయ్య, వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, భవిత స్కూలు ప్రత్యేక విద్య రిసోర్స్ టీచర్ స్వాతి, రెండవ వార్డు ప్రాథమిక పాఠశాల హెచ్ఎం. వెంకటరామిరెడ్డి, ఉపాధ్యాయులు తల్లం సురేంద్రనాథ్, బ్రహ్మయ్య, సిఆర్పి ఉమామహేశ్వరి, మానవతా సంస్థ సభ్యులు బండి హరిచంద్ర రెడ్డి, ఏవి. గోపాల్ రెడ్డి, బండి శివరామిరెడ్డి, నారాయణరెడ్డి, సీఆర్పీ ఉమామహేశ్వరి, కేర్ టేకర్ అరుణ తదితరులు పాల్గొన్నారు.

అట్టహాసంగా నరేన్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-చెన్నూరు: కమలాపురం నియోజకవర్గ వైఎస్సార్ సిపి ఇన్చార్జి పోచం రెడ్డి నరేన్ రామాంజుల రెడ్డి జన్మదిన వేడుకలను మండల వ్యాప్తంగా అట్టహాసంగా నిర్వహించారు. మండలంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బంధుమిత్రులైన వైఎస్ఆర్సిపి నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, నేతృత్వంలో వైఎస్ఆర్సిపి కమలాపురం నియోజకవర్గ విద్యార్థి విభాగం అధ్యక్షులు గుమ్మళ్ల సాయికుమార్ రెడ్డి వివిధ సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ఇందులో భాగంగా చెన్నూరు పాత బస్టాండు, నందు కేక్ కటింగ్ నిర్వహించి, తదుపరి చెన్నూరు సామాజిక ఆరోగ్య కేంద్రం నందు రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

అన్ని ఖాళీలలో అకడమిక్ ఇన్స్ట్రక్టర్లను నియమించాలి

- ఎస్టీయు ఏపీ కడప జిల్లా శాఖ డిమాండ్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: జిల్లాలోని అన్ని ఉపాధ్యాయ ఖాళీ పోస్టులందు అకాడమిక్ ఇన్స్ట్రక్టర్లను నియమించాలని ఎస్టియు కడప జిల్లా శాఖ బుధవారం కడప డిఈఓ డాక్టర్ శంషుద్దీన్ను కోరడం జరిగింది ఉపాధ్యాయ బదిలీ చట్టం ద్వారా జూన్ నెలలో బదిలీలు నిర్వహించిన తర్వాత ఇప్పటికీ దాదాపు 179 మందికి రిలీవర్లు లేని కారణంగా బదిలీ పొందినప్పటికీ అదే పాఠశాలలో కొనసాగుతున్నారని వీరి స్థానంలో అకాడమిక్ ఇన్స్ట్రక్టర్ల నియామకానికి ప్రతిపాదనలు పంపినప్పటికీ కడప జిల్లాలో కేవలం94 ఖాళీలలో మాత్రమే విద్యా వాలంటీర్లను భర్తీ చేయడం నిరాశకు గురిచేసిందని ఇప్పటికీ వందకు పైగా ఎస్టిటి ఖాళీలలో రిలీవర్లు లేక బదిలీ పొందినప్పటికీ అదే స్థానంలో పనిచేయాల్సి వస్తోందని ఉపాధ్యాయ బదిలీ చట్టం ద్వారా ప్రతిష్టాత్మకంగా బదిలీలు చేపట్టినప్పటికీ ప్రయోజనం లేదని వారు డిఈవో దృష్టికి తీసుకువస్తూ మరల ప్రతిపాదనలను కమిషనరేట్గా పంపాలని అన్ని ఖాళీలలో విద్యా వాలంటీర్ల నియామకానికి కృషి చేయాలని ఎస్టియు కడప జిల్లా శాఖ డిమాండ్ చేసింది ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం 79వ వార్షిక కౌన్సిల్ మరియు విద్యా సదస్సు కార్యక్రమానికి డిసెంబర్ 14వ తారీఖున డిఈఓని హాజరు కావాలసిందిగా ఆహ్వానించడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సంగమేశ్వర్ రెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమణారెడ్డి ఆర్థిక కార్యదర్శి సుబ్రహ్మణ్యం చెన్నకేశవరెడ్డి సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా "విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం"

విశాలాంధ్ర-చింతకొమ్మదిన్నె: జాతీయ న్యాయసేవ అధికార సంస్థ న్యూఢిల్లీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశానుసారంగా, డాక్టర్ సి.యామిని, అధ్యక్షులు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప వారి సూచనల మేరకు సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప ఎస్.బాబా ఫక్రుద్దీన్ వారు, కడప జిల్లా అడ్మినిస్ట్రేటివ్ అసిస్టెంట్ డైరెక్టర్ వెల్ఫేర్ ఆఫ్ డిఫరెంట్లి ఏబుల్ ట్రాన్స్జెండర్ అండ్ సీనియర్ సిటిజన్ వారి సమన్వయంతో కడప నగరం శంకరాపురంలో గల ప్రభుత్వ బాలుర అందుల పాఠశాల నందు "విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం "న్యాయ మాడ్యూల్ లీగల్ సర్వీసెస్ క్యాంప్" నిర్వహించారు. అసిస్టెంట్ డైరెక్టర్ వెల్ఫేర్ ఆఫ్ డిఫరెంట్లి ఏబుల్ ట్రాన్స్జెండర్ అండ్ సీనియర్ సిటిజన్ కృష్ణ కిషోర్, జిల్లా విద్యాధికారి శంషుద్దీన్, ప్రభుత్వ అందుల పాఠశాల హెడ్మాస్టర్, ప్రభుత్వ అధికారులు, విభిన్న ప్రతిభావంతుల వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విభిన్న ప్రతిభావంతులు పాల్గొన్నారు.

ఉవ్వెత్తున ఎగిసిన ఉద్యమాలతో ఉద్భవించిన వ్యక్తి నల్లారి

విశాలాంధ్ర- పీలేరు : పీలేరు రెవెన్యూ డివిజన్ కోసం శక్తివంచన లేకుండా అహర్నిశలు కృషిచేసిన ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి కు ప్రజా ప్రశంసలు వెల్లువెత్తాయి.పీలేరు కలికిరి మండలం నగిరిపల్లి ఎమ్మెల్యే కార్యాలయంలో పుంగనూరు, మదనపల్లి, పీలేరు నియోజకవర్గ కూటమి శ్రేణులు,ప్రజలు, అభిమానులు పెద్ద ఎత్తున గజ పూలమాలతో ఘనంగా సత్కరించారు.ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ కిషోర్ కుమార్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలతో మార్మోగించారు.

నీట మునిగిన వరి పొలాలు

విశాలాంధ్ర -అట్లూరు : మండలంలో మొంథా తుపాన్ ప్రభావం తీవ్రంగా కనిపిస్తోంది. గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు పంటలు దెబ్బతినే పరిస్థితి ఏర్పడింది. అక్కడక్కడా వరి పొలాలు నీటిలో మునిగి పోయాయి. మండలంలోని కొండూరు, తదితర పలు గ్రామాల్లో వరి పంట నీటి పాలైంది. మరి కొద్ది రోజుల్లో కోతకు సిద్ధంగా ఉన్న వరి చేలు నేలకొరిగాయి. మండలంలోని సుమారు 100 ఎకరాల్లో వరి, పత్తి పంటలకు నష్టం జరిగినట్లు వ్యవసాయశాఖ అధికారులు ప్రాథమిక అంచనాకు వచ్చారు. ఇంకా రెండు రోజులు కూడా భారీ వర్షాలు కురిసే అవకాశం వున్నందున మరింత నష్టం పెరుగుతుందని భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో వరి పంటకు భారీ నష్టం వాటిల్లే అవకాశం ఉంది.చేతికి అందివచ్చిన వరి పంట తుఫాను కారణంగా నేలకొరిగి నీట మునగడంతో రైతు విలవిలలాడుతున్నాడు. మండలంలో ఈదురు గాలులతో కూడినవర్షాలకు చాలా చోట్ల వరి పంట నేలకొరిగింది. ముఖ్యంగా కొండూరు గ్రామం లో సుమారు 14 ఎకరాల వరకు వరి పంటకు నష్టం వాటిల్లినట్లు నల్ల కుంట నీటి సంఘం అధ్యక్షులు దేవి రెడ్డి.గోపాల్ రెడ్డి, ప్రభలవీదు గురయ్య, ప్రబలవీదు సుబ్బమ్మ, తబలవీదు శీను, బోవిల్ల.పిచ్చిరెడ్డి, చిన్న గోపాలయ్య, కుడమల చిన్నపరెడ్డి తదితరులు వాపోతున్నారు. వరి నీటి పాలైందని అన్నదాతలు వాపోయారు. వంట పొలాల్లో, వరి కోసే పరిస్థితి లేదని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యం నీటి పాలవటంతో ప్రభుత్వ సాయం కోసం దీనంగా ఎదురు చూస్తున్నారు.

గతంలో ఎప్పుడూ ఈ పరిస్థితి రాలేదు నీటి సంఘం అధ్యక్షులు దేవి రెడ్డి గోపాల్ రెడ్డి

వర్షం కురిసిన మరుసటి రోజు ఉదయం పొలాలకు వెళ్లి చూసిన రైతుల గుండె చెరువైంది. రూ. లక్షలు పెట్టుబడి పెట్టి పండిస్తే ఏం మిగలలేదని వాపోతున్నారు. పంట పొలాల్లోని వరి నేలకొరిగి రైతులను కోలుకోకుండా చేసిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

భగవద్గీత పఠన పోటీల్లో రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం సాధించిన వేంపల్లి శ్రీ చైతన్య విద్యార్థిని

విశాలాంధ్ర-వేంపల్లె: స్థానిక ప్రొద్దుటూరులో డిసెంబర్ 1వ తేదీ నిర్వహించిన రాష్ట్ర స్థాయి భగవద్గీత పఠన పోటీలలో వేంపల్లి శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థిని వీ. హిమ సాయి స్నిగ్ధ తన అద్భుత ప్రతిభను కనబరుస్తూ రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం సాధించింది. శివ దర్శనానంద స్పిరిచువల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీలకు రాష్ట్రవ్యాప్తంగా అనేక జిల్లాల నుంచి వేలమంది విద్యార్థులు పాల్గొన్నారు. అందరిలో మెరిసి రాష్ట్రంలో మొదటి స్థానాన్ని దక్కించుకున్న హిమ సాయి స్నిగ్ధకు ట్రస్ట్ తరపున ?10,000 నగదు బహుమతి, గోల్డ్ మెడల్, ప్రశంసా పత్రం మరియు జ్ఞాపిక ప్రదానం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ బి. చక్రపాణి రెడ్డి మాట్లాడుతూ, "మా విద్యార్థిని రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం సాధించడం పాఠశాలకే గర్వకారణం,"అని అభినందిస్తూ, పాఠశాల తరపున విద్యార్థినికి వ్యక్తిగతంగా నగదు బహుమతి, ప్రశంసా పత్రం మరియు జ్ఞాపిక అందించారు. అలాగే పాఠశాల ప్రతిష్టను రాష్ట్రస్థాయిలో వెలుగులోనికి తెచ్చిందని వెల్లడించారు. పాఠశాల డైరెక్టర్లు చేతన్ రెడ్డి మరియు చైతన్య రెడ్డి కూడా హిమ సాయి స్నిగ్ధను అభినందిస్తూ, శిక్షణనిచ్చిన ఉపాధ్యాయులను, తల్లిదండ్రులను ప్రశంసించారు.

ఘనంగా అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని స్థానిక మున్సిపల్ అనిబిసెంట్ ఉన్నత పాఠశాల ఆవరణంలో ఉన్న స్త్రీ శక్తి భవనంలో పట్టణ పేదరిక నిర్మూలన మెప్మా ఆధ్వర్యంలో అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో ఆల్ఆఫ్రయి దివ్యాంగుల రాష్ట్ర కన్వీనర్ అఫ్జల్ మాట్లాడుతూ దివ్యాంగులు జీవనోపాధి పొందడానికి (మెప్మా) ద్వారా దివ్యాంగుల డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దివ్యాంగులు జీవనోపాధి లేదా స్వయం వ్యాపారం చేసుకోవడానికి సబ్సిడీ రుణాలు ఇవ్వాలని కోరారు. పట్టణ మెప్మా టీ.ఈ మహాలక్ష్మి మాట్లాడుతూ దివ్యాంగుల డ్వాక్రా సంఘానికి రూ.10 లక్షల లోన్ మంజూరు అయిందని అన్నారు. ఈ సమావేశంలో దివ్యాంగులు కో-ఆర్డినేటర్స్ విమల, రసూలమ్మ, ఎనాక్, ఆర్పీలు విజయలక్ష్మి, సరస్వతి పాల్గొన్నారు.

విదేశీ భాషలు పై అవగాహన

విశాలాంధ్ర-మదనపల్లె: ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ కళాశాలలో జపనీస్ మరియు ఫ్రెంచ్ భాషల అవగాహన వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో విదేశీ భాషలపై అవగాహన పెంపొందించడం, అంతర్జాతీయ స్థాయి అవకాశాలపై అవగాహన కల్పించడం లక్ష్యంగా చేపట్టబడింది. ఈ వర్క్‌షాప్‌కు శ్రీనర్షల్ ఎఫ్రియమ్, జపనీస్ లాంగ్వేజ్ ట్రైనర్, చెన్నై, రిసోర్స్ పర్సన్‌గా వ్యవహరించారు. ఆయన విద్యార్థులకు జపనీస్, ఫ్రెంచ్ భాషల ప్రాముఖ్యత, ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలు, సాంస్కృతిక వరమైన అవగాహన వంటి అంశాలపై విలువైన సమాచారాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ డాక్టర్ ఎస్. రామలింగ రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ రాయుడు పెయ్యల గారు పాల్గొని, విదేశీ భాషల అభ్యాసం ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న అవకాశాలకు దారితీస్తుందని విద్యార్థులకు సూచించారు.కెరీర్ గైడెన్స్ సెల్ కన్వీనర్ కె. ఈశ్వర రెడ్డి, కార్యక్రమ కోఆర్డినేటర్ రెడ్డి ముబారక్ పాల్గొన్నారు.

ప్రభుత్వ ఏపీపీ, ఏజీపీలుగా నియమితులైన అడ్వాకేట్ లకు సన్మానం

విశాలాంధ్ర- పీలేరు :పీలేరు జిల్లా కోర్టు ఏపీపీ గా నియమితులైన శివప్రసాద్ రెడ్డికి,పీలేరు సీనియర్ సివిల్ కోర్ట్ ఏజీపీ లుగా నియమితులైన భవానిశంకర్ కి పీలేరు బార్ అసోసియేషన్,తోటి న్యాయవాదులు ఘనంగా సత్కరించారు.న్యాయ వ్యవస్థ పట్ల అంకిత భావంతో విధులు నిర్వహిస్తామని, న్యాయపరమైన అంశాలతో ముందుకు వెళ్లుతామని పేర్కొన్నారు. పలువురు న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు.

ఆలయాల అభివృద్ధే లక్ష్యం మంత్రి మండిపల్లి

ఆలయాల అభివృద్ధికి రూ.4,37,80,000

విశాలాంధ్ర- రాయచోటి రూరల్ : ఆలయల అభివృద్దే కూటమి ప్రభుత్వం లక్ష్యమని, రాయచోటి నియోజకవర్గంలోని పలు ఆల యాల అభివృద్ధికి సీఎం చంద్ర బాబు నాయు డు, మంత్రి నారా లోకేష్‌ల సహకారంతో దేవాదాయ శాఖ మంత్రి ఆనం నారాయణ రెడ్డి నిధులు రూ.4,37,80,000 మంజూరు చేసినట్లు ఏపీ రవాణా క్రీడలు యువజన శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. ఆలయాల అభివృద్ధి నిధులు మంజూరు పట్ల నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఆలయాల అభివృద్ధి నీ వైసీపీ ప్రభుత్వం విస్మరించిందన్నారు. ప్రతి అడుగు పేదల సంక్షేమమే కోసం పాటు పడేది కూటమి ప్రభుత్వమని మంత్రి గుర్తు చేశారు. నిధులు మంజూరు చేసిన దేవాదాయ శాఖ మంత్రి ఆనం నారాయణ రెడ్డి కి రాయచోటి ప్రజానీకం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

ఫ్లైఓవర్ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి :సీపీఐ

విశాలాంధ్ర- పీలేరు :పీలేరు పట్టణ లో మదనపల్లి రోడ్డు, చిత్తూరు రోడ్డులో చేపడుతున్న ఫ్లైఓవర్ నిర్మాణ పనులు పూర్తి కాక పట్టణ ప్రజలు వాహన దారులు తీవ్ర నరకయాతన అనుభవిస్తున్నారని యుద్ధ ప్రాతిపదికన ఫ్లైఓవర్ పనులు పూర్తి కావడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సాంబశివ డిమాండ్ చేశారు బుధవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో సిపిఐ పీలేరు నియోజవర్గ కార్యవర్గ సమావేశం నరసింహులు అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో ఫ్లైఓవర్ పనులు పూర్తి కాకపోవడంతో ప్రజల జీవనోపాధి, వ్యాపారాలు, అత్యవసర సేవలు అన్నీ దెబ్బతింటున్నాయని ఆరోపించారు ప్రజల శ్రేయస్సు పట్ల ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్యాన్ని సీపీఐ తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు.ఫ్లైఓవర్ పనులను యుద్ధ ప్రాతిపదికన తక్షణమే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. పీలేరు నియోజకవర్గ సమగ్రాభివృద్ధి చేయాలని కోరారు. మదనపల్లి జిల్లా ఏర్పాటు, పీలేరు డివిజన్ ఏర్పాటుకు ప్రభుత్వానికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పీలేరు నియోజకవర్గ సహాయ కార్యదర్శి నరసింహులు,వి.వి రమణ, శ్రీనివాసులు, బేబీ,రమణ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి జనసేన నేతల భేటీ -ఈవోతో చర్చ

విశాలాంధ్ర- పీలేరు :చిన్న కాలనీలు, వీధులలో ప్రజలకు అసౌకర్యం కలిగిస్తున్న సమస్యలపై పీలేరు పంచాయతీ ఈవో బ్రహ్మానందరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. జనసేన ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి కలప రవి, టిడిపి యూనిట్ ఇంచార్జ్ వెంకటరత్నం, పీలేరు యూత్ అధ్యక్షుడు నరేష్, మండల వైస్ ప్రెసిడెంట్ ధనశేఖర్, జనసేన ప్రధాన కార్యదర్శి గజేంద్ర కలిసి సమావేశమయ్యారు. వీధిలైట్లు, కాలువలు, వాటర్ ప్లాంట్ సమస్యలను పరిష్కరించాలన్నారు.

మెగా పేరెంట్స్ టీచర్స్ డే ను ఘనంగా నిర్వహించాలి: ఎంఈఓ పద్మావతి

విశాలాంధ్ర- నిమ్మనపల్లి: రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు డిసెంబర్ 5వ తేదీన నిర్వహించనున్న మెగా పేరెంట్స్ టీచర్స్ (పీటీఎం) డే కార్యక్రమాన్ని మండలంలోని పాఠశాలలలో ఘనంగా నిర్వహించాలని ఎంఈఓ పద్మావతి, ఎంపీడీవో ఫక్రుద్దీన్ సాహెబ్ లు అన్నారు. బుధవారం మండలంలోని పాఠశాలను, నిమ్మనపల్లిలోని ఉర్దూ పాఠశాలను సందర్శించి పిటిఎం కార్యక్రమం నిర్వహణపై ఉపాధ్యాయులకు పలు సూచనలను చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం అపర్ణాదేవి, ఉపాధ్యాయులు నాదిర్ షావలి, పాఠశాల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నేడు ప్రజా దర్బార్-ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి



విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: నెహ్రూ రోడ్డులోని టీడీపీ కార్యాలయంలో గురువారం పజా దర్బార్ ద్వారా వినతులు స్వీకరిస్తున్నట్లు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 02:00 గంటల వరకు తమ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు నియోజకవర్గ ప్రజల నుండి వినతులను నేరుగా స్వీకరిస్తారని, ప్రజలు తమ సమస్యలను, విజ్ఞప్తులను ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి గారికి నేరుగా తెలియజేయడానికి ఇది ఒక మంచి అవకాశం. ప్రొద్దుటూరు నియోజకవర్గ ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే వరద కోరారు.

మిట్స్‌కు ఉత్తమ ఐ.ఎస్.టి.ఈ ఫాకల్టీ చాప్టర్ అవార్డు

విశాలాంధ్ర-మదనపల్లె:మిట్స్ కళాశాలకు ఇండియన్ సొసైటీ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ వారు "ఉత్తమ ఐ.ఎస్.టి.ఈ ఫాకల్టీ చాప్టర్ అవార్డు–2025 పురస్కారం లభించిందని మిట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పీ. రామనాథన్ అన్నారు. ఇండియన్ సొసైటీ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ వారు పుదుచ్చేరిలో నిర్వహించిన 55వ జాతీయ వార్షిక సదస్సులో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన అన్ని ఛాప్టర్లలో అత్యుత్తమ నాయకత్వం, నిర్వహించిన సాంకేతిక, శిక్షణా, సేవా కార్యక్రమాల పరిణామం, సాంకేతిక విద్యలో నాణ్యత ఆధారంగా మిట్స్ ఐ.ఎస్.టి.ఈ ఫాకల్టీ చాప్టర్‌కు ఈ అవార్డును అందజేసినట్లు ఆయన అన్నారు. మిట్స్ కళాశాల ఐ.ఎస్.టి.ఈ కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీదివ్య కు డాక్టర్ ప్రతాప్ సింగ్ కె. దేశాయ్ ఐ.ఎస్.టి.ఈ అధ్యక్షుడు చేతుల మీదుగా ప్రధానం చేసారని తెలిపారు. ఐ.ఎస్.టి.ఈ వారికి మిట్స్ యూనివర్సిటీ ఫౌండర్ అండ్ ఛాన్సలర్ డాక్టర్ యెన్ విజయ భాస్కర్ చౌదరి, ప్రో ఛాన్సలర్ యెన్. ద్వారకానాథ్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, వైస్ ఛాన్సలర్ డాక్టర్ సి. యువరాజ్ లు కృతజ్ఞతలు తెలిపారు.

బిటి కళాశాలను బీసెంట్యూనివర్సిటీగా ప్రకటించాలి :ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర-మదనపల్లె:బిటి కళాశాలను బీసెంట్ యూనివర్సిటీగా ప్రకటించాలని ఏఐఎస్ఎఫ్ డిమాండ్ చేసింది. ఏఐఎస్ఎఫ్ మదనపల్లి నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో ఎస్టియు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. అన్నమయ్య జిల్లా ఏఐఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి మాధవ్ మాట్లాడుతూమదనపల్లి జిల్లాగా ప్రకటించబోతున్నందుకు కూటమి ప్రభుత్వానికి మరియు ఎన్డీయే కూటమిని స్థానిక ఎమ్మెల్యేకి అభినందనలు తెలిపారు. పెండింగ్లో ఉన్న ఫీజు రీఎంబర్స్మెంట్ బకాయిలు 6400 కోట్ల రూపాయలు వెంటనే విడుదల చేయాలని ముఖ్యంగా, జీఓ. 107, 108లను రద్దు చేయాలన్నారు. పిపిపి విధానాన్ని పూర్తిగా ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. మదనపల్లి బిటి కళాశాలకు యూనివర్సిటీ స్థాయి కల్పించి, దీన్ని బీసెంట్ యూనివర్సిటీగా ప్రకటించాల్సిన అవసరాన్ని ఆయన గట్టిగా ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో గర్ల్స్ కన్వీనర్ కో కన్వీనర్ భవిత,నవ్యశ్రీ మదనపల్లి నియోజకవర్గ సహాయ కార్యదర్శి సాయికిరణ్, ఏఐఎస్ఎఫ్ నాయకులు తరుణ్, రావత్, అనిల్ పాల్గొన్నారు.

చౌడేశ్వరి దేవస్థానం హుండీ ఆదాయం రూ.2లక్షల 57వేలు

విశాలాంధ్ర-పొద్దుటూరు: పట్టణంలోని వసంతపేటలో గల చౌడేశ్వరి దేవి హుండీ ఆదాయం రూ. 2లక్షల 57వేలు 306 వచ్చినట్లు దేవదాయ శాఖ ఇన్స్ స్పెక్టర్ ఏ. కిరణ్ కుమార్ రెడ్డి, ఈవో జగన్ మోహన్ రెడ్డిలు తెలిపారు. బుధవారం అమ్మవారి భక్తులు ద్వార్షల లక్ష్మిరెడ్డి సమక్షంలో హుండీ లెక్కింపు కార్యక్రమం చేపట్టారు. 8 నెలలకు సంబంధించిన ఆదాయం 2లక్షల 57వేల 306 రూపాయలు ఆదాయం వచ్చినట్లు తెలిపారు. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది, అర్చకులు పాల్గొన్నారు.

సమస్యలను విస్మరించి కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేస్తున్న ప్రభుత్వాలు

నగర కార్యవర్గ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర

విశాలాంధ్ర-చింతకొమ్మదిన్నె : కేంద్రంలో రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వాలు ప్రజా సమస్యలను విస్మరించి, కార్పొరేట్ సంస్థల సేవలో మునిగితేలుతూ ప్రభుత్వంగ సంస్థలను నిర్వీర్యం చేస్తు తెగనమ్ముతున్నారని సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర విమర్శించారు. బుధవారం సిపిఐ జిల్లా కార్యాలయంలో సిపిఐ నగర కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంకు హాజరైన గాలి చంద్ర మాట్లాడుతూ మోదీ 12 సంవత్సరాల పాలనలో అన్ని రంగాల్లోను విఫలం చెందారని కేవలం అదానీ, అంబానీలకు, కార్పొరేట్ శక్తులకు దేశ సంపదను దోచిపెట్టడంలో సఫలం అయ్యారన్నారు. దేశంలో 1శాతం ఉన్న బడాబాబుల చేతుల్లో 40శాతం సంపద ఉందని, 50శాతం ఉన్న ప్రజల వద్ద మాత్రం 3శాతం సంపద మాత్రమే ఉందన్నారు. కార్పొరేట్లకు మోదీ ఊడిగం చేయడం తప్ప దేశ ప్రజలకు చేసేందేమీ లేదన్నారు. దేశంలో మత విద్వేషాలు రెచ్చగొట్టి లౌకిక రాజ్యాంగాన్ని మార్చాలని కుట్రలు చేయడం, మనుస్మృతి విధానాలతో పాలన చేస్తున్నారని దుయ్యబట్టారు. దేశంలో అనేక కులాలు, మతాలకు చెందిన ప్రజలు ఐక్యంగా ఉన్నారంటే కేవలం బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగతోనే అన్నారు. మోదీ, బాబు డబుల్ ఇంజన్ సర్కార్ రాష్ట్రాన్ని అప్పులు రాష్ట్రంగా మార్చారని,రాష్ట్రాభివృద్ధి కోసం కేంద్రం చేసిందేమీ లేదనీ విమర్శించారు. అర్హులైన పేదలందరికీ పల్లెల్లో మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్ల ఇంటి స్థలాలు ఇస్తామన్న చంద్రబాబు ఎన్నికల హామీ నేటికీ నెరవేరకపోవడం సిగ్గుచేటన్నారు.

కడప నగర సమగ్ర అభివృద్ధి కోసం, నీతిమంతమైన నగర పాలక పాలన కోసం సిపిఐ ఉద్యమాలను ఉధృతం చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. నగరంలో నాలుగు జోన్ల పరిధిలోని స్థానిక సమస్యలు పరిష్కరించడంలో కార్పొరేషన్ యంత్రాంగం పూర్తిగా విఫలమైందన్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా ఎంతమంది నగర పాలకులు మారినా కడప నగర అభివృద్ధి మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా నేటికీ అభివృద్ధికి ఆమడ దూరంలోవుందన్నారు.వ్యాపార వర్గాల నుండి పెద్ద మొత్తంలో పన్నుల మొండి బకాయిలను మొద్దు నిద్రపోకుండా ముక్కు పిండి వసూలు చేయాల్సిన బాధ్యత నగరపాలక యంత్రాంగంపై ఉందన్నారు.ఈ సమావేశంలో సిపిఐ నగర కార్యదర్శి యన్. వెంకట శివ, సహాయ కార్యదర్శి ఉద్దే మద్దిలేటి, నగర కార్యవర్గ సభ్యులు లింగన్న,బ్రహ్మం, మల్లికార్జున, మునెయ్య, భాగ్యలక్ష్మి, నాగరాజు,యేసు రత్నం,నరసమ్మ, దేవి,సుబ్బరాయుడు, పక్కీరప్ప, ప్రదీప్, భూదేవి తదితరులు పాల్గొన్నారు.

నూతన మండల అధ్యక్షుడు చప్పిడి రమేష్ నాయుడును సన్మానించిన ఎంపీపీ

విశాలాంధ్ర - సుండుపల్లె : తెలుగుదేశం పార్టీ నూతన మండల అధ్యక్షుడు చప్పిడి రమేష్ నాయుడుతో పాటు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి చప్పిడి మహేష్ నాయుడులను మండల ఎంపీపీ రాజమ్మ బుధవారం ఘనంగా సన్మానించారు. చిన్నబిడికి సీనియర్ టిడిపి నాయకులు రాము నాయక్, టిడిపి యువ నాయకులు ప్రవీణ్ నాయక్ లు హర్థిక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ విరమహిళ రెడ్డి రాణి,ఆనంద నాయక్, జయరాం నాయక్ లు పాల్గొన్నారు.

యువతకు ఉద్యోగ కల్పనే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

(కేడీపీ పోటో 20)

విశాలాంధ్ర-రాయచోటి రూరల్ : రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో మెప్మా-నిపుణ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన మెగా జాబ్ మేళాకు అభ్యర్థుల నుంచి అపూర్వ స్పందన లభించింది. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా, యువజన మరియు క్రీడా శాఖ మాత్యులు శ్రీ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ, "ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో వినూత్న సంస్కరణలు అమలు చేస్తూ, ప్రాథమిక స్థాయి నుంచే విద్యార్థినీవిద్యార్థులకు మౌలిక వసతులను అందిస్తోంది. అన్నమయ్య జిల్లా డీఆర్ఓ శ్రీ మధుసూదన్ రావు మాట్లాడుతూ, ఈ మెగా జాబ్ మేళాలో సుమారు 15 కంపెనీలు పాల్గొంటున్నాయని, మొత్తం 600 మంది అభ్యర్థులు హాజరై ఇంటర్వ్యూలు ఎదుర్కొన్నారని వివరించారు.మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ పి.లక్ష్మీదేవి మాట్లాడుతూ, అభ్యర్థులు వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని వృత్తిలో ప్రావీణ్యం సంపాదించి ఉన్నత స్థాయి ఉద్యోగాలను సాధించాలని పిలుపునిచ్చారు. ఈ మేళాలో ఎంపికైన 270 మంది అభ్యర్థులకు ఆఫర్ లెటర్లు అందజేయడం విశేషం. ఈ కార్యక్రమంలో శ్రీ సాయి విద్యాసంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి, రాయచోటి మున్సిపల్ కమిషనర్ జీ. రవి, నిపుణ ఆపరేషన్ మేనేజర్ కార్తీక్, అన్నమయ్య జిల్లా డిపిఎంయు మెప్మా సిబ్బంది, రాయచోటి-రాజంపేట-మదనపల్లి పురపాలక మెప్మా, ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

అయ్యప్పల అన్నభిక్షలో మంత్రి మండిపల్లి

విశాలాంధ్ర- రాయచోటి రూరల్ : పట్టణంలోనే సుద్దలవానపల్లి రోడ్డులో మణికంఠగిరి అయ్యప్ప స్వామి మహాపూజ కార్యక్రమంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అయ్యప్ప స్వాములతో కలిసి మంత్రి రాంప్రసాద్ రెడ్డి బిక్ష చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ హిందూ ధర్మంలో అయ్యప్ప మాల కు ఒక ప్రత్యేక స్థానం ఉందని, చెడును మనలోనించి పారతోలేందుకు కఠినమైన మాల ధారణ ధరించి దీక్ష చేయడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు మడితాటి శ్రీనివాసులు రెడ్డి(కోడి శీను) రంజిత్ రాయల్, గురు స్వాములు పాల్గొన్నారు..

రైతులను ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యం :చప్పిడి మహేష్ నాయుడు

విశాలాంధ్ర-సుండుపల్లె : కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రైతన్న మీకోసం - వర్క్ షాప్ సమావేశంలో భాగంగా మండల పరిధిలోని మాచిరెడ్డి గారిపల్లె పంచాయతీ వాయిలుడ్డు బీడికిలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి చప్పిడి మహేష్ నాయుడు, నూతన మండల అధ్యక్షుడుగా ఎనకై తొలిసారి కార్యక్రమానికి రావడంతో చప్పిడి రమేష్ నాయుడులకు సాంప్రదాయబద్ధంగా ప్రత్యేకంగా అలంకరించిన ఎడ్లబండిలో మాచిరెడ్డిగారిపల్లి టీడీపీ గ్రామ అధ్యక్షుడు బుక్కే.రెడ్డినాయక్ గ్రామ నాయకులతో కలిసి ఘన స్వాగతం పలికారు.బుధవారం మండల వ్యాప్తంగా రైతు సేవా కేంద్రాలలో నిర్వహించారు. ఈడిగపల్లె రైతు సేవా కేంద్రంలో రైత సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీలత హాజరయ్యారు.సీజన్ ప్రారంభ దశలో విత్తనాలు, ఎరువులు,వ్యవసాయ పనిముట్లు రైతు సేవా కేంద్రాలలో అందుబాటులో ఉంచాలన్నారు.రైతు మాట్లాడుతూ పంటలు వేసిన రైతుల పొలాలలో అడవి పందుల బెడద ఎక్కువ ఉండటం వలన పంటలను నాశనం చేస్తున్నాయని రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని రైతులు ఆవేదన చెందడం జరిగింది. ఈ కార్యక్రమంలోమండల వ్యవసాయ అధికారి ఎస్. మహబూబ్ బాషా,టిడిపి సీనియర్ నాయకులు వెంకటేశ్వర్లు నాయుడు, యూనియన్ భాష,మండల ప్రధాన కార్యదర్శి యూసుఫ్, మహేష్ వర్మ,జనసేన పార్టీ నాయకులు రెడ్డి రాణి,రామ శ్రీనివాస్,బిజెపి రాజంపేట అసెంబ్లీ కన్వీనర్ రామ జగదీష్,గ్రామ అధ్యక్షుడు సుబ్బరామ నీటి సంఘం అధ్యక్షుడు ఆనంద రెడ్డి,శివారెడ్డి, ఎంపిటిసి నాగేశ్వరరావు,రెడ్డి నాయక్, ఆనంద నాయక్,జయరాం నాయక్,దేరింగుల రవి, సుధాకర్,చరణ్,బీలు నాయక్, సివి రమణ,టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

డైలీ మార్కెట్ వద్ద రోడ్డపై ప్రజలకు ఇబ్బంది :నిసార్ అహ్మద్

విశాలాంధ్ర-మదనపల్లె: సిమెంటు రోడ్డ వేసి క్యూరింగ్ చేసిన తరువాత బంకమట్టి రోడ్డపై వదిలేసిన కాంట్రాక్టర్ పైన అధికారులు చర్యలు తీసుకోరా అని మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిసార్ అహమ్మద్ ప్రశ్నించారు. బుధవారం చిత్తూరు బస్టాండు సమీపంలో చెంబకురు వెళ్ళే రహదారిలో డైలీ మార్కెట్ సమీపంలో స్దానిక ప్రజలు నిసార్ అహమ్మద్ దృష్టికి సమస్యను తీసుకుని వెళ్ళారు. గత రెండు నెలలుగా ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నా సంబంధిత అధికారులు స్పందించలేదని స్దానికులు వాపోయారు. నిత్యం అత్యంత రద్దీగా ఉండే దారిలో కాంట్రాక్టర్ నిర్వహకంపై నిసార్ అహమ్మద్ మాట్లాడుతూ సిమెంట్ రోడ్డ వేసి అనంతరం క్యూరింగ్ కోసం వేసిన బంక మట్టి రోడ్డు పక్కకు తోసి వేసి ప్రజలకు ఇబ్బందులు కలుగుతుందని అన్నారు. ప్రజలు పడుతున్న ఇబ్బంది స్వయంగా చూడటం జరిగిందని అన్నారు. మట్టిని తొలగించాల్సిన కాంట్రాక్టర్ పక్కకు వేసి వెళ్ళిపోయాడని, సంబంధించిన శాఖ అధికారులు తొలగించడానికి సరైన చర్యలు తీసుకోవాలని సూచించారు. వర్షం రావడంతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నాని, ఇప్పటికైన స్పందించి మట్టిని తొలగించాలని కోరారు. గతంలో సైతం చిత్తూరు బస్టాండు సర్కిల్ నుంచి ఆర్ అండ్ బి కి వెళ్ళే దారిలో సైతం సిమెంట్ రోడ్డు వేసిన సందర్భంలో ఇలాగే చేశారని గుర్తు చేశారు. అధికార యంత్రాంగం సరైన చర్యలు తీసుకుని ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని కోరారు.

స్క్రబ్ టైఫస్ వ్యాధి ప్రాణాంతకం కాదు-ప్రధాన వైద్యాధికారినిడాక్టర్ శిరీష

విశాలాంధ్ర- పీలేరు: జ్వర సంబంధమైన అనారోగ్య లక్షణాలు బహుశా స్క్రబ్ టైఫస్ కావచ్చు? నిర్లక్ష్యం చేయకుండా డాక్టర్ ని సంప్రదించాలని డా: శ్రీగిరీష అన్నారు. బుధవారం తలుపుల పిహెచ్ సి ప్రధాన వైద్యాధికారులు డా: శ్రీగిరీష వారి సిబ్బందితో కలిసి పురవీధుల్లో "స్క్రబ్ టైఫస్ - నివారణ చర్యలు " అవగాహన కల్పించారు.కిటకము కుట్టినచోట నల్లని మచ్చలు/ దద్దుర్లు, తీవ్ర తల, ఒంటి నొప్పులతో కూడిన జ్వరం, కండ్ల కళక లక్షణాలతో మొదలయ్యే "స్క్రబ్ టైపస్" వ్యాధి రికెట్సియా కుటుంబానికి చెందిన "ఓరియంటి సుట్సు గముసి అనే బాక్టీరియా" సంక్రమణ కలిగిన బిగ్గర మైట్ కిటకము వ్యక్తిని కుడితే ఈ వ్యాధి వస్తుందని,రక్త పరీక్షల ద్వారానే కనుగొనే ఈ వ్యాధి వ్యక్తినుండి వ్యక్తికి రాదని, ప్రాణాంతకమే లేని ఈ వ్యాధికి వ్యాక్సిన్లు లేవని,వ్యాధి నివారణ చర్యల్లో భాగంగా..ఎలుకలు, చుంచు, చిట్టి ఎలుకలు పందికొక్కులు నిర్మూలిం చాలన్నారు. ఇవి సంచరించే ప్రాంతాల్లోని గడ్డిపై నిద్రించుట,కూర్చోనుట చేయరాదని.నివాస ప్రాంత పరిసరాల్లో గడ్డిపై గమాక్స న్/మలాథియన్,లాంటివి పిచ్చికారి చేయాలని వ్యాధిపై శ్రీగిరీష అవగాహన కల్పించారు.కార్యక్రమంలో డిప్యూటీ హెచ్ఇఓ కొండయ్య,ఏయన్ ఫామున్నిసా,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతన్న మీకోసం వినూత్న కార్యక్రమానికి శ్రీకారం

విశాలాంధ్ర- రాయచోటి రూరల్ : రైతన్న మీకోసం వినూత్న కార్యక్రమానికి రాష్ట్ర శ్రీకారం చుట్టిందని రాష్ట్ర యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుధవారం రాయచోటి నియోజకవర్గంలోని గొర్ల ముదివేడు సచివాలయంలో వ్యవసాయంలో పంచ సూత్రాలపై ఏడు రోజుల పాటు కార్యక్రమాలు నిర్వహించామని, అగ్రిటెక్‌పై రైతుల్లో చైతన్యం తీసుకు వద్దామనన్నారు. వ్యవసాయ రంగంలో పెనుమార్పుల ద్వారా సాగును లాభసాటి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పలు కార్యక్రమాలను చేపడుతోందన్నారు. రైతులకు వ్యవసాయం గిట్టుబాటు అయ్యేలా ఆధునిక పద్ధతుల ద్వారా పంటలకు మరింత విలువ జోడించేలా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను మరియు శాస్త్రీయ వ్యవసాయంతోనే రైతుకు గిట్టుబాటు అవుతుందనే అంశాన్ని రైతు సేవా కేంద్రాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. ప్రభుత్వం ప్రకృతి సేద్యాన్ని మరింతగా ప్రోత్సహిస్తున్నదన్నారు. ఇప్పటికే ఆయా ఉత్పత్తులకు సర్టిఫికేషన్‌తో పాటు ట్రేసబిలిటీ చేస్తున్నాం. సాగులో పురుగుమందుల వినియోగం వల్ల జరిగే నష్టాలను రైతులకు స్పష్టంగా అర్థమయ్యేలా వివరించాలనన్నారు. అలాగే సమర్థ నీటి నిర్వహణ, భూసార పరీక్షలు, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వం ఇస్తున్న మద్దతు వంటి విషయాలను రైతులకు తెలియజేయడం ద్వారా మంచి ఫలితాలు సాధించేందుకు అవకాశం ఉంటుందని ఈ కార్యక్రమంలో ద్వారా చేపట్టిన కార్యక్రమాలను రైతులకు ఎల్లవేళలా వ్యవసాయ శాఖ సిబ్బంది అందుబాటులో ఉండి అవగాహన కల్పించాలన్నారు.

కానుగులకుంట అక్రమాలను పరిశీలిస్తున్న ఇరిగేషన్ డిఈ

విశాలాంధ్ర-బి.కొత్తకోట: బి కొత్తకోట నగర పంచాయతీ బెంగ ళూరు రోడ్డులో ఉన్న కానుగల కంట చెరువు కబ్జాలపై స్థానిక జనసేన నాయకుడు రెడ్డి మోహన ఇరిగేషన్ డిఈకి ఫిర్యాదు చేశారు. దీంతో ఇరిగేషన్ డీఈ చెన్నకేశవరెడ్డి బుధవారం కానుగలకుంట చెరువు పరిశీలించి ,ఆక్రమణలు చూసి త్వరలో ఎంఆర్ఓతో కలిసి చెరువును సర్వే చేయించి సాధ్యమైనంత త్వరగా కానుగలకుంట పూర్వ స్థితికి తీసుకొస్తామని హామి ఇచ్చారు.కానుగలకుంట చెరువు కాలువల ఆధునికీకరణ పనులు పూర్తి చేస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నీటి సంఘం నాయకులు మద్దేపల్లి శంకర,విజయ్, చంద్రబాబు , విశ్వనాథ్, నాగరాజు, జనసేన, టీడీపి కార్యకర్తలు పాల్గొన్నారు.

దోబూచులాడుతున్న టమోటా ధరలు

విశాలాంధ్ర- గుర్తంకొండ: టమోటా ధర రైతులతో దోబూ చులాడుతూ రోజురోజుకు రైతు లతో చెలగాటమాడుతున్నది ప్రాంతాలలో రైతుల శ్రమించి సాగు చేసిన టమాటా దిగుబడు లతో మార్కెట్‌కు వెళితే దోబూచు లాడుతున్న దృశ్యాలు కనబడు తున్నాయి. రెండు వారాల మందు లేకపోవడం వర్షాలకు కాయలు దెబ్బ తినడం నాణ్యత లోపించడంతో రైతుల త్రివంగ నష్టపోయారు ఆ తర్వాత ధరలు పెరగడంతో ఆనందించారు. ఇటీవల మళ్ళీ తగ్గు ముఖం పట్టాయి. మహారాష్ట్రతో పాటు ఇతర ప్రాంతాలు దిగుబడులు ప్రారంభం కావడంతో ఎగుమతులు తగ్గి ఈ పరిస్థితి నెలకొన్న మండి యాజమాన్యులు కుమ్మక్కయ్యాయిరా అనే అనుమానం వస్తోంది.

నిబంధనలు ఉల్లంగిస్తే చర్యలు

విశాలాంధ్ర- సింహాద్రి పురం : నిబంధనలు ఉల్లంఘిస్తే వాహన దారుల పైన చర్యలు తప్పవని ఎస్సై రవి కుమార్ తెలిపారు. మండలంలోని పాతపల్లి క్రాస్ వద్ద బుధవారం నాడు తమ సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీ చేపట్టారు సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ నిబంధన ఉలంగించి వాహనాలు నడుపుతున్న వారి పైన జరిమాణాలు, చర్యలు తీసుకుంటామన్నారు వాహనాలు నడిపేవారు డ్రైవింగ్ లైసెన్సు, వాహన పత్రాలు కలిగి ఉండాలన్నారు ద్విచక్ర వాహనాదారులు హెల్మెట్ ధరించాలన్నారు. వాహనదారులు నిబంధనలు ఉల్లంఘించడం వల్లే ప్రమాదాలకు దారితీస్తున్నాయన్నారు. సరైన పత్రాలు లేని పదిమంది వాహనా దారులకు1850 రూపాయలు జరిమానా విధించమన్నారు.

రైతుల అభిప్రాయాల మేరకే పంటసాగు

విశాలాంధ్ర-సంబేపల్లె: ప్రభుత్వం లాభసాటి వ్యవసా యమే లక్ష్యంగా పంటల సాగులో రైతన్న మీకోసం కార్యక్రమం రైతుల అభిప్రా యాల సేకరణకు వర్క్ షాపు లు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర పాల ఏకరీ కార్పొరేషన్ చైర్మన్ నాగేశ్వర్ నాయుడు, సంబేపల్లె మండల వ్యవసాయ శాఖ అధికారి కిషోర్ నాయక్, ఎఈఓ రేణుక తెలిపారు. బుధవారం సంబేపల్లె రైతు సేవ కేంద్రంలో రైతులతో వర్క్ షాప్ నిర్వహించారు. ప్రభుత్వం అవలంబి స్తున్న పంచశీల సూత్రాలు పాటించాలని తెలియ జేశారు. నీటి లభ్యత, ఆదాయ ఆధారిత పంట సాగులు, పంట సాగులో ఖర్చు తగ్గించి ఆదాయం వచ్చే పంటలు సాగు చేసుకోవాలని తెలియజేశారు. రైతు లకు సూచనలు సలహాలను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విలేజ్ వ్యవసాయ శాఖ అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

మై ఫోర్ మహేష్ ను కలిసిన కూటమి సభ్యులు

విశాలాంధ్ర-గుర్రంకొండ: మై ఫోర్ మహేష్ ను కూటమి సభ్యులైన గుర్రంకొండ జన సేన పార్టీ నాయకులు నక్క గోపి, టిడిపి మండల నాయ కులు నక్క సతీష్ ఏ.పీ ఐ ఏసి రాష్ట్ర డైరెక్టర్ పదవి అలం కరించిన మై ఫోర్ మహేష్ ను మర్యాదపూర్వకలసి అభినం దించారు. ఇలాంటి పదవులు మరెన్నో అలంకరించాలని తెలిపారు. రాష్ట్రస్థాయిలో సేవా కార్యక్రమాలు నిర్వహించి పదిమందిని ఉపయోగపడాలని ఈ సందర్భంగా కోరారు రాబోయే రోజులలో మరింత విస్తృత స్థాయిలో పార్టీ కోసం ముందు ఉంటానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

అరటిలో నియంత్రణ పద్ధతులు పాటించాలి

విశాలాంధ్ర -సింహాద్రిపురం :అరటిలో నియంత్రణ పద్ధతులు పాటించాలని అరటి పరిశోధన శాస్త్రవేత్త శిరీష రైతులకు తెలిపారు. మండల పరిధిలోని బలపనూరు,గురిజాలలో అరటి తోటలను పరిశీ లించారు. అరటి రైతులకు సిగతోక ఆకుమచ్చ తెగులుపై బుధవారం బలపనూరులోని ఆర్ఎస్‌కె శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ ప్రస్తుతం వర్షాల కారణంగా ఆకు మచ్చ వ్యాప్తి వేగంగా ఉండే అవకాశం ఉంటుందన్నారు. సిగతోక తెగుళ్లు డిసెంబర్ మాసంలో ఎక్కువగా చలి తీవ్రత గాలిలో తేమ శాతం ఎక్కువ ఉండటం వలన ఈ తెగుళ్లు ఎక్కువగా వ్యాప్తి చెందే అవకాశం ఉంటుందన్నారు. ఈ సిగతోక తెగుళ్లు సోకితే పెరు గుదల మందగించి దిగుబడులు తగ్గిపోతాయి, కాయలు సైజు పక్వానికి రాకముందే కాయలు మాగిపోతా యన్నారు. సరైన సస్యరక్షణ చేపడితే ఈ తెగులను నిర్మూలించవచ్చన్నారు. ముదురు ఆకు లతో మొదటగా ఈ తెగులు వ్యాపిస్తుం దన్నారు ప్రారంభ దశలో మంకోబేబ్ లేదా క్లోరత లోనిల్ ఒక లీటర్ నీటిని రెండు గ్రాములు చొప్పున పిచికారి చేయాలన్నారు. 15 రోజుల తర్వాత ప్రొపై కొనా జోలు ఒక లీటర్ నీటిని ఒక మిల్లీలీటర్ చేసుకోవా లన్నారు. గెల వేసిన తర్వాత అజాక్సిస్ట్రోబిన్ మరియు డైఫెనాకానాలజోలు ఒక లీటర్ నీటిని ఒక మిల్లీలీటర్ పిచికారి చేసుకోవాలని తెలిపారు ఉద్యాన శాఖ అధికారి మల్లేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ అరటి సాగు చేసే రైతులకు రాష్ట్ర కుటుంబ ప్రభుత్వం రైతులను ప్రోత్సహించేందుకు సమగ్ర ఉద్యానాభివృద్ధి పథకం ద్వారా రాయితీలు ఇచ్చి వెన్నుదన్నుగా నిలవాలని సంకల్పించింది అన్నారు ఆర్థికంగా ఊతమిస్తే కొంతవరకు ఉపశనం కలుగుతుందని పాలకులు నిర్ణయిం చారన్నారు మండల పరిధిలో 3150 ఎకరాల విస్తీర్ణంలో అరటి సాగులో ఉందన్నారు. అనంతరం జిల్లా ఉద్యాన శాఖ అధికారి సతీష్ ఉద్యాన శాఖల అమలవుతున్న పథకాల గురించి రైతులకు వివరించారు. డ్రిప్పు, తుంపర్ల గురించి సూక్ష్మ నీటిశాఖ పిడి రైతులకు అర్థమయ్యే రీతిలో వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్కే సిబ్బంది, గ్రామ రైతులు పాల్గొన్నారు.

పేదలందరికీ ఇళకల స్థలాలు, ఇళ్లను మంజూరు చేయాలి.

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : అర్హులైన పేదలందరికీ కూటమి ప్రభుత్వం ఇంటి స్థలాలను, ఇళ్లను, రేషన్ కార్డులను, పింఛన్లను, మంజూరు చేయాలని, రాయల సీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి కోరారు. బుధవారం తన కార్యాలయం నందు నగరంలోని స్థానిక సమస్యలపై, పేదలందరికీ ఇంటి స్థలాలు ఇవ్వాలంటూ, కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుంచి పేదలకు ఎక్కడ కూడా ఇంటి స్థలాలను ఇవ్వలేదని, ఎప్పుడో నిర్మించిన ఇల్లు మాత్రమే ఇప్పుడు ప్రారంభించి గొప్పలు చెప్పుకుంటు న్నారని, కూటమి ప్రభుత్వం కొత్తగా ఇంటి స్థలాలను ఇళ్లను ఇవ్వలేదన్నారు.ఈనెల 16వ తేదీన స్థానిక సమస్యలు, ఇంటి స్థలాలు, ఇల్లు రేషన్ కార్డులు, పింఛన్ల కోసం చలో కార్పొరేషన్ కార్యాలయం నందు పెద్ద సంఖ్యలో జన సమీకరణ చేసి ఆందోళన నిర్వహించను న్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టియు రాష్ట్ర కార్యదర్శి సిద్దిరామయ్య, ఆర్ సి పి నగర కార్యదర్శి వర్గ సభ్యులు మడగలం ప్రసాద్, తస్లీమ్, బాల చెన్నయ్య, డి జి హెచ్ పిఎస్ నాయకులు వెంకటేష్, ఓబులేసు, నగర కమిటీ సభ్యులు,రవి, శంకరయ్య, చినసుబ్బయ్య, నూర్ భాషా తదితరులు పాల్గొన్నారు.

చట్టం న్యాయాల పట్ల అవగాహన కలిగి ఉండాలి

విశాలాంధ్ర-వాల్మీకిపురం : నేటి సమాజంలో ప్రతి ఒక్కరూ చట్టం, న్యాయాల పట్ల పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండా లని వాల్మీకిపురం జూనియర్ సివిల్ కోర్టు ఏజీపీ రమణపేర్కొన్నారు. బుధవారం దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా స్థానిక ఆర్టీసీ బస్టాండ్లో న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ దివ్యాం గుల కోసం ప్రస్తుతం ఉన్న చట్టాలు, న్యాయస్తానాల ద్వారా ఉచిత సేవలు తదితర వాటిని తెలియజేశారు. ప్రతి ఒక్కరూ చట్టాల పట్ల అవగాహన పెంచుకోవడం ద్వారా న్యాయస్థానాల సేవలను సద్వినియోగం చేసు కోవాలని కోరారు. అనంతరం పలువురు దివ్యాంగులకు వారి సమస్యలు తెలుసుకుంటూ న్యాయ స్తానాల సేవల పట్ల అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో బార్ అసోసి యేషన్ అధ్యక్షులు రవిప్రకాష్, న్యాయవాదులు, మండల న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది, సీనియర్ సిటిజన్లు, దివ్యాంగులు పాల్గొన్నారు.

కేంద్రీయ విద్యాలయాన్ని ప్రారంభించండి

కేంద్ర విద్యా శాఖ మంత్రికి ఎంపీ మిథున్ రెడ్డి వినతి

విశాలాంధ్ర - మదనపల్లె : మదనపల్లె పట్టణ కేంద్రానికి మంజూరైన కేంద్ర విద్యాలయాన్ని ప్రారంభించాలని రాజంపేట పార్లమెంట్ సభ్యులు (ఎంపీ) పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి బుధవారం కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన జీని కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మిథున్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం లోనే మదనపల్లెలో కేంద్ర విద్యాలయం ప్రారంబించేందుకు అనుమతులు లభించా యన్నారు. ఈ విద్యా సంవత్సరనమ 2025-26 విద్యా సంవత్సరంలోనే కేంద్ర విద్యా లయం ప్రారంభం కావాల్సి ఉందన్నారు. అయితే పరిపాలన కారణాలవల్ల ఈ ఏడాది ఆలస్యం అయిందని, వచ్చే విద్యా సంవత్సరం 2026-27లో తప్పక ప్రారంభించాలని కేంద్రమంత్రిని విజ్ఞప్తి చేశామన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి : సర్పంచ్ నారాయణ ఆదేశం

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం : మండలంలోని మల్లెపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చదువుతున్న పేద విద్యార్థులకు నాణ్యమైన భోజనము అందించాలని ప్రభుత్వం ప్రవేశపెట్టిన మెనూ తప్పనిసరి పాటించాలని మల్లెపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ చిలమల లక్ష్మీదేవి భర్త తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చిలమల నారాయణ యాదవ్ పేర్కొన్నారు. బుధవారం ఆయన విద్యా కమిటీ చైర్మన్ గురు ప్రసాద్‌తో కలిసి మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు ప్రభుత్వము అమలు చేస్తున్న మెనూ ప్రకారమే భోజనాన్ని విద్యార్థిని విద్యార్థులకు చేస్తున్నారా లేదా అనే విషయాన్ని పాఠశాలల్లో ఉన్న ప్రధానోపాధ్యాయున్ని అడిగి తెలుసు కున్నారు. అలాగే ప్రతిరోజు విద్యార్థిని విద్యార్థులకు మంచి పౌష్టిక భోజనాన్ని అందించాలని పాఠశాల ఉపాధ్యాయ సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి

భోజనాన్ని చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ నివారణకు మొబైల్ వాహనం ప్రారంభం

విశాలాంధ్ర-రాయచోటి:జిల్లా ఎయిడ్స్ నియంత్రణ, నివారణ సంస్థ(దిశ) ముఖ్యంగా దూర ప్రాంతాల ప్రజలకు హెచ్ఐవి ఎయిడ్స్ సేవలందించుటకు మొబైల్ ఇంటిగ్రేటెడ్ కౌన్సెలింగ్, టెస్టింగ్ సెంటర్ ఐసిటిసి వాహన సేవలు మరింత కీలకం కానున్నాయని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.లక్ష్మీ నరసయ్య వెల్లడించారు. బుధవారం స్థానిక డిఎంహెచ్ఓ ఆఫీస్‌లో రాష్ట్ర ఎయిడ్స్ వ్యాధిలో సంచలనంగా హెచ్ఐవి ఎయిడ్స్ నియంత్రణకు కొత్త సంచార ఐసిటిసి వాహన సేవా వాహనాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంచార ఐసిటిసి వాహనం ఇంటింటికి వెళ్లి కౌన్సెలింగ్, టెస్టింగ్ అవగాహన కార్యక్ర మాలను అందించనున్నదని తెలిపారు. 2030 నాటికి హెచ్ఐవి ఎయిడ్స్ రహిత జిల్లాగా చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఈ సంచార వాహనాన్ని జిల్లాకి కేటాయిం చినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ మధుసూదన్ రెడ్డి, డిఎన్ఎంఒ విష్ణు వర్ధన్ రెడ్డి, పిసిఎస్ఎస్ ప్రోజెక్ట్ మేనేజర్ టి.స్వాతి, ఎల్ డబ్ల్యాయస్ అల్లవల్లి, ఎస్ టిఎస్ శ్రీనివాసులు, సంచార వాహనం కౌన్సిలర్, ల్యాబ్ టెక్నీషియన్, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా మైనింగ్ అధికారుల నిర్లక్ష్యంపై విచారణ జరపాలి :సీపీఐ

విశాలాంధ్ర-రాయచోటి రూరల్ : జిల్లా మైనింగ్ శాఖలో నెలకొన్న అవ్యవస్థలు, అక్రమ మైనింగ్ కార్యకలాపాలపై అధికా రులు నిర్లక్ష్యంగా, వ్యవహరిస్తున్నారని సిపిఐ రాయచోటి నియోజకవర్గం కార్య దర్శి సిద్దిగాళ్ళ శ్రీనివాసులు, అన్నారు, బుధవారం స్థానిక సిపిఐ నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ, అక్రమంగా తరలిస్తున్న, మట్టి, ఇసుక, రేవు మరియు రాయి తవ్వకాల వల్ల ప్రజల జీవన ప్రమాణాలు దెబ్బతింటున్నాయి. ప్రభుత్వ ఆదాయానికి భారీ నష్టం వాటిల్లుతున్నా అధికారులు కనీస చర్యలు తీసుకోకపోవడం బాధాకరం.అక్రమ మైనింగ్‌పై వెంటనే ప్రత్యేక విచారణ కమిటీను ఏర్పాటు చేసి, మైనింగ్ అధికారుల నిర్లక్ష్యం, అవినీతి ఆరోపణలపై పారదర్శకమైన దర్యాప్తు జరిపి బాధ్యులను సస్పెండ్ చేయాలన్నారుప్రజలకు నష్టం కలిగించే మైనింగ్ అనుమతులను రద్దు చేసి, స్థానిక ప్రజల అభిప్రాయం తీసుకునే విధానాన్ని అమలు చేయాలి. జిల్లా ప్రజలు ఎన్నోసార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ స్పందించకపోవడం మైనింగ్ అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల పక్షాన భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో పోరాటం నిర్వహిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి జగన్ బాబు, పి ఆంజనేయులు, పవన్ తదితరులు పాల్గొన్నారు.

స్మార్ట్ కిచెన్‌లు వద్దు..వంట ఏజెన్సీలే ముద్దు

కడప డీఈవో కార్యాలయం ఎదుట నిరసన

విశాలాంధ్ర-చింతకొమ్మదిన్నె : మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని స్మార్ట్ కిచెన్లు వద్దు అని వంట ఏజెన్సీలు ముద్దు అని ఏఐటీయూసీ జిల్లా ప్రదాన కార్యదర్శి ఎల్.నాగసుబ్బారెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం కడప డీఈవో కార్యాలయం ఎదుట ఎపి మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసి ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్.నాగ సుబ్బారెడ్డి డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కేసి.బాదుల్లా మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షుడు ఎస్.చాంద్ బాషాలు ప్రసంగించారు. 23 సంవత్సరాలుగా సేవలందించినా కార్మికులకు ప్రభుత్వం నుంచి ఎలాంటి గుర్తింపు లేదన్నారు. ప్రభుత్వాలు మారినప్పుడల్లా మధ్యాహ్న భోజన కార్మికులను తొలగించడం ఎంత వరకు సమంజసమన్నారు.రోజువారీ కనీసం రూ.700 చొప్పున వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన కార్మికులు అనారోగ్యానికి గురై ఆస్పత్రికి వెళ్లినా ఇతరులను ఏర్పాటు చేసి వెళ్లాలని, లేనిపక్షంలో రాజీనామా చేయాలని బెదిరింపులకు దిగుతున్నారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. ప్రతి రోజూ పని చేస్తున్నా మధ్యాహ్న భోజన కార్మికులకు నెలకు రూ.3 వేలు మాత్రమే ఇవ్వడం ఏమి న్యాయమని ప్రశ్నించారు. ఇదీ కూడా సకాలంలో ఇవ్వడం లేదన్నారు. హర్యానాలో మెటర్నటీ సెలవులు మంజూరు చేస్తున్నారని, నెలకు రూ.7 వేలు వేతనం ఇస్తున్నారని తెలిపారు. కేంద్రం వాటా 60 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం వాటా కలిపి వేతనం ఇవ్వాల్సి ఉందన్నారు. కనీస వేతనం రూ.10 వేలు పెంచాలని, మెటర్నటీ సెలవులు ఇవ్వాలని, నిత్యావసర ధరలకు అనుగుణంగా మెస్ ఛార్జీలు రూ.20పెంచాలని, గ్యాస్‌ను ప్రభుత్వమే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కామాక్షమ్మ సులోచనమ్మ వర్కింగ్ ప్రెసిడెంట్ మేరీ కోశాధికారి పార్వతి లక్ష్మీదేవి నారాయణ శంకరయ్య లీలావతి సర్వేసర్ శారద భాషా గురుదేవి తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ కోటి సంతకాల సేకరణలో తరిగొండ ప్రకాష్ రెడ్డి

విశాలాంధ్ర-గుర్రంకొండ : వైఎస్ఆర్సిపి పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా కోటి సంతకాల సేకరణలో భాగంగా చెరువు మొరవపల్లిలో పార్టీ నాయ కులు తరిగొండ ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాలమరకు కోటి సంతకాల సేకరణ నిర్వహించమన్నారు వైసిపిబలోపేతానికి కృషి చేస్తామన్నారు.

గుర్తు తెలియని వృద్దుడు మృతి

విశాలాంధ్ర-మదనపల్లి :మదనపల్లి మండలం, కొత్తపల్లి వద్ద గుర్తు తెలియని వృద్ధిడి మృతదేహం లభ్య మైనట్లు తాలూకా ఎస్ఐ చంద్ర మోహన్ తెలిపారు. మండలంలోని కొత్తపల్లి పంచాయతీ, చెంబకూరు రోడ్డులో 70 సంవత్సరాలు పైబడి ఉన్న ఓ గుర్తు తెలియని వృద్ధుడు బుధవారం చనిపోయాడు. గ్రామస్తులు గుర్తించి, తాలూకా పోలీసులకు సమాచారం అందించడంతో వెంటనే వెళ్లి మృతదేహాన్ని పరిశీలించి పంచనామా అనంతరం, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించామన్నారు. మృతుడి వివరాలు తెలియాల్సి ఉందని, ఆచూకి తెలిసిన వారు తాలూకా పోలీసులను సంప్రదించాలనితెలిపారు.

లక్ష చేప పిల్లలను విడుదల చేసిన ఎమ్మెల్యే పుట్టా సుధాకర్‌యాదవ్

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు ఎర్ర చెరువులో లక్ష చేప పిల్లలను ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ విడుదల చేశారు. చేపల పెంపకంతో మత్స్యకారులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని గ్రామీణ ప్రాంతం ఆర్థిక అభివృద్ధిలో చేపల పెంపకం కూడా ఒకటన్నారు. చేపలను ఆహారంగా తీసుకోవడం మంచి పోషకాహార భద్రతను చేకూరుస్తుందన్నారు. ఎమ్మెల్యేతో పాటు స్థానిక టిడిపి నాయకులు చెరువులో చేప పిల్లలను విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు రాష్ట్ర డైరెక్టర్ దాసరి బాబు, మార్కెట్ యార్డ్ చైర్మన్ ఏపీ రవీంద్ర,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనువాసులు, కోన సుబ్బారావు,ఐతా బాబు, వెంకటసుబ్బయ్య, శ్రీనివా సులు, ఆకుల కృష్ణయ్య, మాదం రమణ,ఎరుకలయ్య,పోతులూరు,అక్బర్‌పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

విశాలాంధ్ర -గాలివీడు: రైతుల సంక్షే మమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని పూలు కుంట సర్పంచ్ పార్థసారధి రెడ్డి అన్నారు. బుధవారం సీఎం చేపట్టిన రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా, మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదేశాల మేరకు పూలుకుంట రైతు సేవా కేంద్రంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో హార్టికల్చర్ సహాయ కుడు వినోద్ కుమార్,టీడీపీ నాయకులు నాగేశ్వరరావు, కొండారెడ్డి, గోపా లయ్య,డీలర్లు రెడ్డప్ప రెడ్డి, టోపీవలి, ఎఫ్ఏలు మహేశ్వర్ రెడ్డి, వీరాంజ నేయులు,పట్టు ప్రకృతి వ్యవసాయ అధికారులు,రైతులు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం వేడుకలు

విశాలాంధ్ర -బి.కోడూరు : పోరు మామిళ్ల లోని భవిత కేంద్రంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలను ఐఈఆర్‌టీ సునీల్ అధ్యక్షతన సమావేశాన్ని ఏర్పాటు చేశారు. మండల విద్యాశాఖ అధికారులు పి. వెంకటయ్య ఎ. కొండిశెట్టి మాట్లాడుతూ దివ్యాంగుల పట్ల కుటుంబంలో గానీ, సమాజంలో గాని ఎలాంటి చిన్న చూపు చూడవద్దన్నారు. దివ్యాంగ విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్య క్రమంలో దివ్యాంగుల తల్లిదం డ్రులకు మంచి తిథిభోజనాన్ని ఏర్పాటు చేసిన ఎస్టియు పోరుమామిళ్ల మండల శాఖ ప్రధాన కార్యదర్శి యస్. అబ్దుల్ హుసేన్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఫిజియోథెరపీ డాక్టర్ నాగార్జున, పీఎస్ హెచ్ఎం జాషువా, ఎస్టీయు రాష్ట్ర కౌన్సిలర్ స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ కె.పుల్లయ్య ఎంఐఎస్ కో ఆర్డినేటర్ రాధా పాల్గొన్నారు.

వేదాంత హాస్పిటల్స్‌లో 'కీ' హోల్ బైపాస్ సర్జరీ

డాక్టర్ కె. అశోక్ కుమార్, డాక్టర్ ఎన్.శ్రవణ్ కుమార్ రెడ్డి వెల్లడి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : నగరంలోని ఐటిఐ సమీపంలో ఉన్న వేదాంత హాస్పిటల్స్‌లో చిన్న కోతతో 'కీ' హోల్ బైపాస్ సర్జరీ చేస్తున్నట్లు ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ కె. అశోక్ కుమార్, డాక్టర్ ఎన్.శ్రవణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం వేదాంత హాస్పిటల్స్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో గుండె శస్త్ర చికిత్స అంటే స్టెర్నం మొత్తం కోతకు గురి అయ్యేదని తెలిపారు. ఇప్పుడు చాతి దగ్గర రెండున్నర అంగుళాలు మాత్రమే కోతకు గురవుతుందని చెప్పారు. దీని ద్వారా రోగి కేవలం మూడు రోజుల్లోనే డిశ్చార్జి అయి ఇంటికి వెళ్ళవచ్చన్నారు. ఇన్ఫెక్షన్ రేటు తక్కువగా ఉంటుందని, నెల రోజుల్లోనే వారి పనులు వారు చేసుకోవచ్చని తెలిపారు. మహానగరాలకే పరిమితమైన ఈ ఆపరేషన్ ప్రస్తుతం కడప వేదాంత హాస్పిటల్స్‌లో అందుబాటులో ఉందని చెప్పారు. గుండె ఆపరేషన్లు అవసరమైన వారు తమ ఆసుపత్రిలో సంప్రదిం చాలని కోరారు. అతి తక్కువ ఖర్చుతో ఆపరేషన్ పూర్తవుతుందని పేర్కొన్నారు. సమావేశంలో ప్రముఖ న్యూరో సర్జన్ నిపుణులు డాక్టర్ క్రాంతి కుమార్, కిడ్నీ వ్యాధి నిపుణులు డాక్టర్ ఎన్. దినేష్ కుమార్ రెడ్డి, హాస్పిటల్స్ సిఎవో డాక్టర్ శివ శంకర్ పాల్గొన్నారు.

దివ్యాంగులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

విశాలాంధ్ర-పెద్దతిప్పసముద్రం: దివ్యాంగులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని జేఏసీ జిల్లా లీడర్ సురేంద్ర అన్నాడు. స్థానిక మండలం పరిషత్ పాఠశాలలో మండల స్థాయి అధికారుల ఆధ్వర్యంలో దివ్యాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ నుంచి ఎన్నో సంక్షేమ పథకాలు అందుతున్నాయని వీడిని దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు ఏఎస్ఐ వరప్రసాద్, ప్రధానోపాధ్యాయులు సరళ దేవి, కెవి రమణ, దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ కూలీలకు సాగుభూమిని పంపిణీ:సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి టి.కృష్ణప్ప

విశాలాంధ్ర-బి.కొత్తకోట : మండలంలోని బీరంగిలో ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ, అగ్రవర్ణ పేదలు తదితర భూమిలేని వ్యవసాయ కూలీలకు ఒక్కొక్క కుటుంబానికి మూడు ఎకరాలు చొప్పున సాగు భూమిని పంపిణీ చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి టి.కృష్ణప్ప రాష్ట ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం బీరంగి, మొరవపల్లి ఎస్సీ కాలనీలో, సిపిఐ బీరంగి శాఖ సమావేశం, శాఖ కార్యదర్శ పి.నారాయణస్వామి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో టి. కృష్ణప్ప,నియోజకవర్గపు కార్యదర్శి ఎస్.మనోహర్ రెడ్డి,లు ప్రసంగించారు..ఈ కార్యక్రమంలో మండల ఏఐటీయూసీ అధ్యక్షులు రఘునాథ సిపిఐ నాయకులు జి.లక్ష్మన్న,జి. శంకర, ప్రసాదు,గంగన్న, వెంకటరమణ,వెంకటేష్, నాగరాజు,వెం కటేష్, మంజుల,మమత,కదిరప్ప తదితరులు పాల్గొన్నారు.

అన్నదాత సుఖీభవ - రైతన్న మీకోసం వర్క్ షాప్

తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు

విశాలాంధ్ర -కడప : రైతు కుటుంబాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు గారు అండగా ఉంటారని,ప్రభుత్వ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని చమర్తి జగన్ మోహన్ రాజు సూచించారు.బుధవారం రాజంపేట మండలం, హస్తవరంలో పర్యటిస్తూ అన్నదాత సుఖీభవ - రైతన్న మీకోసం వర్క్ షాప్ కార్యక్రమంలో పార్లమెంట్ అధ్యక్షులు-నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు పాల్గొని రైతులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అధికా రులు ఏవో నాగలక్ష్మి,పశు వైద్య శాఖ అధికారులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సుబ్బ నరసయ్య నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు మేడికొండు రవికుమార్ నాయుడు, మండల ప్రధాన కార్యదర్శి జీ.వీ సుబ్బరాజు,సొసైటీ చైర్మన్ ముల్లగూరి సుబ్రహ్మణ్యం నాయుడు,పోలి నీటిసంఘం చైర్మన్ నాగినేని నాగేశ్వరరావు నాయుడు, సర్పంచ్ మహేందర్ రెడ్డి,మాజీ మండల అధ్యక్షులు బాసినేని వెంకటేశ్వర్లు నాయుడు, హస్తవరం టిడిపి గ్రామ అధ్యక్షులు శివరామ రాజు, టిడిపి కన్వీనర్ చమర్తి చంద్రశేఖర్ రాజు,వైస్ సర్పంచ్ నరసింహ రాజు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఆదాయం పెరిగేలా ప్రణాళిక సిద్ధం చేయండి

విశాలాంధ్ర- రామాపురం: ప్రస్తుత రవి సీజన్లో పంట సాగులపై రైతులకు ఆదాయం పెరిగేలా ప్రణాళిక సిద్ధం చేయాలని రామపురం మండల వ్యవసాయ అధికారిని నాగమణి సిబ్బందికి సూచించారు. మండ లంలోని నల్లగుట్ట పల్లి పంచాయతీ రైతు సేవా కేంద్రంలో బుధవారం రైతన్న నీ మీకోసం అనే కార్యక్రమంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఇంజనీర్ మహబూబ్ భాష, పట్టు పరిశ్రమ అధికారి లక్ష్మీదేవి శశికళ, రైతు సేవా సిబ్బంది.ఏఎస్ఓ నాగసుబ్బ రాయుడు. గ్రామ టిడిపి నాయకులు.రైతులు తదితరులు పాల్గొన్నారు..

ర్యాలీని విజయవంతం చేయండి

విశాలాంధ్ర- రామాపురం: రాయచోటిని జిల్లా కేంద్రంగా కొనసాగించేందుకు సీఎం చంద్రబాబు, మండిపల్లె రాంప్రసాద్ రెడ్డి ఆదేశాల మేరకు గురువారం రాయచోటిలో చెక్ పోస్ట్ నుంచి బంగ్లా వరకు జరుగు ర్యాలీని విజయవంతం చేయాలని రామాపురం మండల టిడిపి అధ్యక్షులు గాలివీటి సురేందర్ రెడ్డి అన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 13 గ్రామ పంచాయతీలలో టిడిపి నాయకులు కార్యకర్తలు వివిధ సంఘాల నాయకులు స్వచ్ఛందంగా సేవా సంస్థలు ప్రజలు పాల్గొని విజయ వంతం చేయాలని ఆయన కోరారు.

జగన్ దమ్ము, ధైర్యం గురించి దేశానికే తెలుసు

- శిబ్యాల విజయ భాస్కర్ వెల్లడి

విశాలాంధ్ర-రాయచోటి: అన్నమయ్య జిల్లా భవిష్యత్తును బలి పీఠంపై పెట్టి రాజకీయ లాభాల కోసం వ్యవహరిస్తున్న కూటమి ప్రభుత్వంపై వైఎస్ఆర్‌సీపీ బీసీ సెల్ రాష్ట్ర ప్రతినిధి శిబ్యాల విజయ భాస్కర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగనన్న దమ్ము, ధైర్యం గురించి దేశానికే తెలుసునన్నారు. ప్రజల మనసు గెలిచి అభివృద్ధి పరచడం ఒక విధానం అయితే ప్రతీకార రాజకీయాలు, అబద్ధ ప్రచారాలు, జిల్లా చీల్చివేత వంటి పనులు మాత్రం కూటమి ప్రభుత్వ అసలు స్వభావాన్ని బట్టబయలు చేస్తున్నాయని వ్యాఖ్యానించారు. అన్నమయ్య జిల్లా ఏర్పాటుకు 6 నియోజకవర్గాల కలయికతో జిల్లా కేంద్రం దక్కేలా చేసిన దూరదృష్టి అప్పటి ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి దేనని ఆయన స్పష్టం చేశారు. అప్పటి ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి హయాంలో మంజూరయ్యి నిలిచిపోయిన ముఖ్య పనులను వెంటనే పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు..శిల్పారామం, క్రికెట్ స్టేడియం, పట్టణ సర్కిల్స్, రోడ్లు, సుందరీకరణ పనులు, ఇవన్నీ పూర్తి చేస్తేనే కూటమి నేతల చిత్తశుద్ధి ఏంటో ప్రజలకు తెలుస్తుందన్నారు. అన్నమయ్య జిల్లా చీల్చివేతపై కుట్రలను ఆపాలని చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు సాంబశివ, బేధావుల సగం అధ్యక్షులు రవీంద్ర యాదవ్, రాష్ట్ర ట్రేడ్ ఇడియట్ కార్యదర్శి సజీవయ్య, తంబళ్లపల్లి నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు రెడ్డి శేఖర్, పలువురు పాల్గొన్నారు.

8న వాల్మీకిపురంలో సీతారాముల కళ్యాణం

విశాలాంధ్ర-వాల్మీకిపురం:శ్రీపట్టాభి ,రామాలయంలో ఈనెల 8న సోమవారం టీటీడీ ఆధ్వర్యంలో పునర్వసు సీతారాముల కళ్యాణోత్సవ వేడుకలు నిర్వహించనున్నట్లు ఆలయ అధికారులు కృష్ణమూర్తి, నాగరాజు తెలిపారు. కళ్యాణం, హెూమాధి , సాయంత్రం తిరుచ్చిపై సీతాలక్ష్మణ సమేత పట్టాభిరాముడి నగరోత్సవం కార్యక్రమాలు జరుగుతాయన్నారు.

మత్స్యకారుల అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయం

- 12లక్షల చేప పిల్లలను బ్రహ్మ సాగర్‌లో విడుదల: ఎమ్మెల్యే పుట్టా

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం: మండలంలో ఉన్న ప్రతి మత్స్యకారుడు అభివృద్ధి చెందాలనేది ప్రభుత్వ ధ్యేయమని మైదుకూరు ఎమ్మెల్యే పుట్ట సుధాకర్ యాదవ్ పేర్కొన్నారు. బ్రహ్మసాగర్ రిజర్వాయర్లో మత్స్యకారులు జీవనోపాధి కోసం సాగర్ రిజర్వాయర్ 1200లక్షల చేప పిల్లలను విడుదల చేసి అనంతరం ఆయన మాట్లాడుతూ బ్రహ్మ సాగర్ లో ప్రస్తుతం నీటి విలువ 16.8 టీఎంసీలు ఉన్నాయని బ్రహ్మసాగర్ రిజర్వాయర్లో మత్స్యకారులు చేపల వేటతో జీవన ఉపాధి పొందాలన్నారు. విడతలవారీగా చేపలను విడుదల చేయడం జరిగిందని అందులో భాగంగానే మొదటి విడతగా 12 లక్షల చేప పిల్లలను మత్స్యకార శాఖ అధికారులతో కలిసి విడుదలను చేశారు. తన సొంత మండలమైన బ్రహ్మంగారిమఠం అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తున్నామని త్వరలో బ్రహ్మంగారి మఠం సుందరంగా తీర్చిదిద్దుతామన్నారు. ప్రస్తుతం భూ సమస్యలతో నామండల ప్రజలు అవస్థలు పడుతున్నారని సమస్య లేకుండా చూసేందుకు రెవెన్యూ అధికారులతో ప్రత్యేకంగా భూ సర్వేను చేయిస్తున్నామని దీని ద్వారా వందల ఎకరాలు వేరే మండలాల్లో ఆక్రమణలు చేస్తున్నారని తను సొంత మండలం అయినా గ్రామ ప్రజల కోసమే భూ హక్కును కలిగే విధంగా సర్వే చేస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరికి భూమిని అందించ బాధ్యత తన పైన ఉందని ఈ విషయంపై రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లామని ఆయన కూడా ఎంతో అభిమానిస్తున్నాడన్నారు. త్వరలో భూ పంపిణీకి శ్రీకారం చుడతామని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా ప్రస్తుతం సాగర్ రిజర్వాయర్ గేట్లు మరమ్మత్తుల కోసం టెండర్లను పిలుస్తున్నామని త్వరలో కూడా గేట్లు మరవత్తులు పనులు చేపట్టి నీటిని నిలువ ఉంచేందుకు ప్రభుత్వంతో చర్చించి అధికారులతో సాగర్ కు మళ్ళీ నీళ్లు తెచ్చే విధంగా చూస్తామని ప్రస్తుతం బద్వేల్ నియోజకవర్గంలో అన్ని చెరువులు సాగర్ నీటితో నింపేమని రైతులు ఆనందంగా ఉండడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. మత్స్యకార శాఖ జిల్లా అధికారి నాగయ్య, అన్నమయ్య జిల్లా మత్స్యకార శాఖ అధికారి సుస్మిత, ఎఫ్‌డిఓ బాలరాజ్, అభివృద్ధి అధికారి రామచంద్ర రెడ్డి, బ్రహ్మంగారిమఠం ఎంపీపీ వీరనారాయణరెడ్డి, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి, జిల్లా మత్స్యకార సంఘం వైస్ ప్రెసిడెంట్ కులయప్ప, సీనియర్ నాయకులు, యపురెడ్డి శ్రీనివాసులరెడ్డి, సోమిరెడ్డి పల్లె సహకార పరపతి సంఘం చైర్మన్ యల్లటూరి సాంబశివ రెడ్డి, పూజా శివ యాదవ్, నాయకులు బోలా శ్రీనివాసులు, మత్స్యకార వెంకటసుబ్బయ్య, రమణ, సుబ్బయ్య, మైదుకూరు టీడీపీ నాయకులు కార్యకర్తలు, మత్స్యకార శాఖ, ప్రభాకర్ అధికారులు పాల్గొన్నారు.

పాత్రికేయుడు మధుసూదన్ మృతి బాధాకరం

- ఘన నివాళులు అర్పించిన ప్రజా ప్రతినిధులు
- కుటుంబానికి అండగా నిలిచిన ఏపీయూడబ్ల్యూజే నాయకులు

విశాలాంధ్ర-రాజంపేట: సమాజ శ్రేయస్సు కోసం తన కలం ద్వారా అహర్నిశలు పరితపించే ఆంధ్రప్రభ దినపత్రిక రాజంపేట టౌన్ పాత్రికేయుడు కొమ్మినేని మధుసూదన్ నాయుడు మృతి చాలా బాధాకరమని రాజంపేట అసెంబ్లీ ఇన్చార్జి చమర్తి జగన్మోహన్ రాజు అన్నారు. బుధవారం ఆయన భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసి అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. వీరితో పాటు టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయ్ శేఖర్ రెడ్డి, గీతాంజలి విద్యా సంస్థల అధినేత ఎస్వీ రమణ, టిడిపి లీగల్ సెల్ జిల్లా అధ్యక్షులు లక్ష్మీ నారాయణ, ఆంధ్రప్రభ మేనేజర్ కృష్ణయ్య, బ్యూరో ఇంచార్జ్ సుబ్బరాయుడు, నియోజకవర్గ ఇన్చార్జ్ సాంబశివ నాయుడు వీరితోపాటు మరికొంత మంది పాల్గొని నివాళులర్పించారు.

పాత్రికేయుడు కుటుంబానికి అండగా నిలిచిన ఏపీయూడబ్ల్యూజే యూనియన్..

గుండెపోటుతో ఆకస్మాత్తుగా మృతి చెందిన ఏపీయూడబ్ల్యూజే కార్యవర్గ సభ్యులు మధుసూదన్ కుటుంబానికి రాజంపేట ఏపీయూడబ్ల్యూజే కార్యవర్గం అండగా ఇచ్చింది. మృతుని కుటుంబానికి సహాయం చేసేందుకు యూనియన్ సభ్యులు తమ వంతు సహాయంగా రూ.20వేలు కుటుంబ సభ్యులు అందజేశారు. అంతేకాకుండా సహచర పాత్రికేయుడు కుటుంబానికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని కమిటీ సభ్యులు తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ తుపాకుల సురేష్ బాబు, రాజంపేట ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు ఓబులేసు, ప్రధాన కార్యదర్శి మందా శివయ్య, కోశాధికారి సునీల్, నరసింహ, దుర్గయ్య, శివయ్య, చామంచి వెంకటసుబ్బయ్య, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

భగవద్గీత పోటీలో జోనల్ విజేతగా హారికా రెడ్డి

విశాలాంధ్ర-నందలూరు: శివ దర్శనానంద స్పిరుచ్యువల్ ట్రస్ట్ ప్రొద్దుటూరు నిర్వహించిన రాష్ట్ర స్థాయి భగవద్గీత పోటీలో శ్రీ అన్నమాచార్య అకాడమీకి చెందిన విద్యార్థిని ఓ. హారికా రెడ్డి జోనల్ స్థాయిలో ప్రథమ స్థానం సాధించిది ఈ పోటీలో దాదాపు 150 మంది విద్యార్థులు పాల్గొనగా హారికా రెడ్డి ఉత్తమ ప్రతిభ కనబరిచింది. పాఠశాల కరస్పాండెంట్ సమ్మెట శివ ప్రసాద్ మాట్లాడుతూ హారికా విజయం మా సంస్థ కు గర్వకారణం అని కొనియాడారు. ఆమె ఇంకా ఉన్నత స్థాయిలో రాణిస్తుందనే నమ్మకం ఉందని తెలిపారు. డైరెక్టర్లు మాడపూరి హేమలత, బాల ఆంజనేయులు, సమ్మెట ఉమామహేశ్వరరావు, రిటైర్డ్ ఎల్ఐసి ఏవో మాడపూరి సుబ్బరాయుడు, ఉపాధ్యాయురాలు లలిత, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

అకడమిక్ ఇన్స్ట్రక్టర్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర-గాలివీడు: మండలంలోని నాలుగు పాఠశాలల్లో తాత్కాలిక ప్రాతిపదికన పనిచేయుటకు అకడమిక్ ఇన్స్ట్రక్టర్ల నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారులు పి. నాగరాజు,వి. శ్రీనివాసులు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గాండ్లపల్లి హైస్కూల్, నూలివీడు హై స్కూల్,తూముకుంట హై స్కూల్,చావిడిపల్లి మోడల్ ప్రైమరీ స్కూల్‌లకు ఒక్కొక్క ఎస్‌జిటీ పోస్టు మంజూరు చేసినట్లు వారు పేర్కొన్నారు. ఎంపికైన అభ్యర్థులకు గౌరవ వేతనంగా నెలకు రూ.10,000 చొప్పున అందించనున్నారు.ఈ పోస్టుల సేవా కాలం 08-12-2025 నుంచి 07-05-2026 వరకు ఉండనుంది.ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తులను పూర్తిగా పూరించి, ఈ నెల 5వ తేదీ సాయంత్రం లోపల గాలివీడు మండల విద్యాశాఖ కార్యాలయంలో సమర్పించవలసిందిగా వారు సూచించారు.

సమస్యలను స్నేహపూర్వకంగా పరిష్కరించాలి

- దస్త్రాల నిర్వహణ పట్ల సంతృప్తి
- గ్రామాల్లో శాంతిభద్రతలపై ఆరా
- పరిసరాల పరిశుభ్రత పై అభినందనలు
- పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన డిఎస్పి

విశాలాంధ్ర-ఎర్రగుంట్ల: తనిఖీల్లో భాగంగా బుధవారం ఎర్రగుంట్ల పోలీస్ స్టేషన్‌ను జమ్ములమడుగు డిఎస్పి వెంకటేశ్వర రావు సందర్శించారు. ఈ సందర్భంగా సిబ్బంది అధికారులు ఆయనకు స్వాగతం పలికారు. పలు కేసులకు సంబంధించినదస్త్రాలను డిఎస్పి పరిశీలించారు. వాటి నిర్వహణ పట్లసంతృప్తి వ్యక్తం చేశారు. స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాల్లో శాంతిభద్రతలపై ఆరా తీశారు.ప్రజల సమస్యలను స్నేహపూర్వకంగా పరిష్కరించాలని డి.ఎస్.పి సూచించారు. కేసులను త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. శక్తి యాప్‌పై మహిళలకు అవగాహన కల్పించాలని సూచించారు. సిఐ విశ్వనాథరెడ్డి, ఎస్సై నాగమురళి పూర్తి వివరాలను డీఎస్పికి వివరించారు. అనంతరం ఆయన పోలీసు సిబ్బందితో సమావేశం అయ్యారు. సిబ్బందికి డిఎస్పి పలు సూచనలు చేశారు.

ఘనంగా ఎన్ఎస్ఎస్ ముగింపు కార్యక్రమం

విశాలాంధ్ర-పెద్దముడెం: మండలంలోని ఎన్కోబలి పంచాయతీలో బుధవారం ఎన్.ఎస్.ఎస్ ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా ఏడవ రోజు క్యాంప్ ముగింపు కార్యక్రమం ఎంపీపీ పాఠశాల ఎన్.ఓ పల్లె నందు ప్రిన్సిపాల్ ఎన్. అమరేంద్ర కుమార్ ఎన్.ఎస్.ఎస్. పి.ఓ వేంకటనరసయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉదయం ఏం. పి.పి పాఠశాల నందు మొక్కలు నాటడం జరిగింది. ప్రిన్సిపాల్ అమరేంద్ర కుమార్ మాట్లాడుతూ ఎన్.ఎస్.ఎస్ ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొన్న వాలంటీర్లు అందరికీ సేవాభావం, సాంఘిక సేవ, నైతిక అభివృద్ధి అలవడతాయన్నారు. ఎన్.ఎస్.ఎస్. పి.ఓ వేంకటనరసయ్య మాట్లాడుతూ వారం రోజుల పాటు జరిగిన కార్యక్రమాల గురించి వివరించారు. సర్పంచ్ పద్మావతి నాయక్ మాట్లాడుతూ వారం రోజుల పాటు పరిసరాల పరిశుభ్రత, అవేర్నెస్ కార్యక్రమంలు, రోడ్డుకు ఇరువుపుల చెట్లు నాటడం వంటి కార్యక్రమాలు చాలా బాగా చేశారన్నారు. ఎంఈఓ మనోహర్ మాట్లాడుతూ ఇలాంటి క్యాంప్ వలన యువతలో సేవాభావం, సమాజ సేవ అలవడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అమరేంద్ర కుమార్, ఎన్.ఎస్.ఎస్ పిఓ వేంకటనరసయ్య, సర్పంచ్ పద్మావతి నాయక్, పంచాయతీ సెక్రటరీ శైలజ, పాఠశాల హెచ్.ఏం మదన్, శ్రీనివాసులు, అధ్యాపకులు రవీంద్ర, వినాయకారెడ్డి, ముస్తఫా, అతిథి అధ్యాపకులు ఆంజనేయులు, సాంబశివ, అనిత, ఆలియా ,ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్స్ పాల్గొన్నారు.

పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన

విశాలాంధ్ర-మైదుకూరు: మైదుకూరు మున్సిపాలిటీ అభివృద్ధిలో భాగంగా ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ 19వ వార్డు శ్రీనగర్‌కు రూ.17లక్షల నిధులు మంజూరు చేయించటం జరిగింది. ఇవాళ మున్సిపాలిటీ 19వ వార్డు నందు 17,00,000 రూపాయలతో సిమెంట్ రోడ్డు, మురికి కాలువ పనులకు శంకుస్థాపన చెయ్యటం జరిగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ మున్సిపాలిటీ అభివ ృద్ధికి తాను ఎల్లప్పుడూ ముందు ఉంటానని, త్వరలోనే మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు దాదాపు 10 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చెయ్యబడుతున్నది అని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు రాష్ట్ర డైరెక్టర్ దాసరి బాబు, ఆకుల క ృష్?య్య, కసెట్టి చంద్ర, జనసేన కౌన్సిలర్, పండిటి క ృష్?మూర్తి,కార్యకర్తలు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన తప్పనిసరి

- సబ్ ఇన్స్పెక్టర్ శ్యామ్ సుందర్ రెడ్డి

విశాలాంధ్ర-మైలవరం: సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని మైలవరం పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ శ్యామ్ సుందర్ రెడ్డి పేర్కొన్నారు. ఎస్పీ ఆదేశాల మేరకు బుధవారం సాయంత్రం మండలంలోని దొమ్మరనంద్యాల గ్రామంలో మహిళల భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్యామ్ సుందర్ రెడ్డి మాట్లాడుతూ సామాజిక మాధ్యమాల పట్ల అప్రమత్తంగా ఉండాలని చెరవాణుల్లో మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. సమాజంలో బాలికలు, మహిళల భద్రతకు సంబంధించిన చట్టాలపై అవగాహన కల్పించి బాలికలు, మహిళలు ఎదుర్కొంటున్న మానసిక, శారీరక వేధింపుల పట్ల ఎలా వ్యవహరించాలో సూచనలు ఇచ్చారు.మహిళలకు ఏదైనా సమస్య వస్తే 100 లేదా 112, గృహింస 151, మహిళల వేధింపులు, 1091 సైబర్ నేరాలకు సంబంధించి 1930 నెంబర్ కు ఫోన్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ఐ లక్ష్మీ రెడ్డి, సిబ్బంది హృదయ కుమార్, ఖాజా మోహిద్దీన్, దజేంద్ర మరియు భారీ సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

ఘనంగా నరేన్ రెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-చింతకొమ్మదిన్నె: కమలాపురం వైయస్సార్సీపీ నియోజకవర్గ ఇంచార్జ్ నరేన్ రామాంజుల రెడ్డి జన్మదిన వేడుకలను బుధవారం నాడు వైయస్సార్ సర్కిల్ లో వైఎస్ఆర్పి కమలాపురం నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు గజ్జల ఈశ్వర్ రెడ్డి మండల కన్వీనర్ గూడా ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ కేక్ కటింగ్ ఏర్పాటు చేశారు. ఈ కేక్ కటింగ్ ముఖ్య అతిథిగా డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి చేతుల మీదుగా జన సందోహం మధ్య కేక్ కటింగ్ చేశారు. అనంతరం కార్యకర్తలకు, అభిమానులకు ప్రజలకు స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో గూడ సదానంద రెడ్డి,ఓబుల్ రెడ్డి, జయరామిరెడ్డి, శ్రీ రామిరెడ్డి, బాబు, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

జాతీయ హాకీ జట్టుకు విద్యార్థి ఎంపిక

విశాలాంధ్ర-చింతకొమ్మదిన్నె: నవంబర్ 22 నుంచి 24వ తేదీ వరకు విశాఖపట్నం జిల్లాలో అనకాపల్లి జరిగిన అండర్ 19 రాష్ట్రస్థాయి పోటీల్లో బయనపల్లి శ్రీ వెంకటేశ్వర ఎయిడెడ్ ఉన్నత పాఠశాల విద్యార్థి జాతీయస్థాయి పోటీలకు టీ. కావ్య ఎంపికైనట్టు ప్రధానోపాధ్యాయుడు దీనదయాళ్, వ్యాయామ ఉపాధ్యాయుడు పవన్ కుమార్, ఉపాధ్యాయులు అభినందించారు.నవంబర్ 23 నుంచి 25 తేదీ వరకు విజయనగరంలో జరిగిన అండర్ 17 ఖో ఖో బాలికల విభాగంలో తమ పాఠశాల విద్యార్థిని చైత్ర, హోసిని జిల్లా నుంచి పాల్గొని ప్రతిభ ఘనపరిచారని తెలిపారు.